విశాలాంధ్ర
కృష్ణా జిల్లా

## సీఎం వీడియో కాన్ఫరెన్స్‌లో కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల కలెక్టర్లు

**విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర సచివాలయం నుంచి సోమవారం జిల్లా కలెక్టర్లతో సమావేశం నిర్వహించారు. ఈ కాన్ఫరెన్స్‌లో కృష్ణా కలెక్టర్ డి.కె.బాలాజీ, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా.జీ.సృజన పాల్గొన్నారు. గత ప్రభుత్వ కలెక్టర్ల సదస్సు ప్రజావేదిక కూల్చి విధ్వంస పాలనకు నాంది పలికితే నేటి కలెక్టర్ల సదస్సు రాష్ట్ర అభివృద్ధికి నాంది కావాలన్నారు. రాష్ట్రంలో సమర్థులైన అధికారులు ఉన్నా గత ప్రభుత్వం చేపట్టిన అస్తవ్యస్థ విధానాలతో రాష్ట్రం దెబ్బతిందని,మళ్లీ ఆంధ్రప్రదేశ్ బ్రాండ్ నిలబెట్టడానికి అన్ని శాఖల ఎంఎల్యేలు, మంత్రులు. అధికారులు ఐకమత్యంతో సమిష్టిగా పనిచేయాలన్నారు. ప్రభుత్వంపై వస్తున్న తప్పుడు ప్రచారాన్ని అధికారులు తిప్పికొట్టాలని, అధికారులు సోషల్ మీడియా ద్వారా మంచిని చెప్పి తప్పుడు ప్రచారానికి కౌంటర్ ఇవ్వాలన్నారు. ముఖ్యమంత్రి మాట్లాడుతూ 1995 నుండి విధిగా కలెక్టర్ల కాన్ఫరెన్స్ పెట్టి దిశనిర్దేశం చేస్తున్నా సోమవారం నిర్వహించిన కాన్ఫరెన్స్ చరిత్రను తిరగరాస్తుందన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ గీతాంజలీ శర్మ, జిల్లా పశుసంవర్ధక అధికారి శ్రీనివాసరావు, జిల్లా మత్స్య శాఖ అధికారి చంద్రశేఖర్, జిల్లా వ్యవసాయ అధికారి ఎన్. పద్మావతి,ఉద్యాన అధికారి జ్యోతి, డీఎఫ్ఓ రాజశేఖర్, గనుల శాఖ అధికారి కొండారెడ్డి, డ్వామా పిడి సూర్యనారాయణ, పంచాయితీరాజ్ ఎస్ఈ విజయకుమారి, డీఎస్ఓ పార్వతి, డిఇఓ తహేరా సుల్తానా, పౌర సరఫరాల డీఎం. సతీష్,జడ్పీ సీఇఓ ఆనంద్ కుమార్ శిశు సంక్షేమ శాఖ పిడి. సువర్ణ, డిఎం అండ్ హెచ్ఓ గీతాబాయి పాల్గొన్నారు.

## టిడ్కో ఇక్కట్లు తొలగేనా?

- మౌలిక వసతులు లేకుండా ఇల్లు ఇస్తే ఎలా?
- 2వేల మందికే తాగునీరు సరఫరా చేయలేక పోతే 8912 వస్తే పరిస్థితి ఏంటి
- ప్రజలను ఇబ్బందులకు గురి చేయడం న్యాయమేనా

**విశాలాంధ్ర-గుడివాడ :** పేరు గొప్ప ఊరు దిబ్బలాగ గుడివాడలోని టిడ్కో గృహాల లబ్ధిదారుల పరిస్థితి ఏర్పడింది. ముఖ్యమంత్రి చంద్రబాబు గతంలో కేంద్ర ప్రభుత్వం పెద్దలతో మాట్లాడి 2016లో తీసుకువచ్చిన పిఎంఏవైయూ పథకం కింద తీసుకు వచ్చిన టిడ్కో గృహాలు నేడు ప్రజలకు పూర్తిస్థాయిలో ఉపయోగపడటం లేదనిది వాస్తవం. ఆనాడు ఎంతో హాటహాసంగా ఇంత వరకు ఏ ప్రభుత్వం వచ్చిన ఈ లాంటి గృహ నిర్మాణలు చేయాలేరని, నూతన టైక్నలజీ అయిన షీల్ వాల్‌తో నిర్మించే గృహాలు ప్రజలకు అన్ని విధలుగా ఉపయోగపడుతాయాన్ని చెప్పి మారి 8912 మంది లబ్ధిదారులను ఎంపికి చేసి వారికి లాటరీ పద్ధతిలో అపార్టుమెంట్‌లు అందజేశారు. అనంతరం అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం ఈ టిడ్కో ఇల్లు విషయంలో మూడేళ్లు పట్టించుకోకుండా తాత్సారం చేసి 4వ సంవత్సరం హడవిడిగా కొన్ని పనులు చేసి లబ్ధిదారులకు అందజేశారు.

### వేధిస్తున్న మౌలిక సదుపాయాలు

మల్లాయపాలెం గ్రామ పంచాయతీలోని 8912 ఎ.పి. టిడ్కో ఇళ్ళు నిర్మాణం చేసి హడావిడిగా మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహనరెడ్డిచే అప్పటి మాజీ మంత్రి కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) టిడ్కో గృహాలను లబ్ధిదారులకు అందజేశారు. ఈ ప్రాంతంలోని ప్రజలకు ముఖ్యమైన తాగునీరు అందించే వాటర్ ట్యాంక్ పూర్తి అవకుండనే ఇచ్చారు. రోడ్లు, డ్రైనేజీ, పార్కు, పోలీస్‌స్టేషన్, ప్రాథమిక ఆరోగ్యం కేంద్రాలు లేకుండా ప్రజలు నివాసయోగంగా ఉండడానికి, పూర్తిస్థాయిలో అందుబాటులోకి రాకుండనే లబ్ధిదారులకు అందజేశారు. నిర్వహణపైన సంబంధిత నిర్మాణ ఏజెన్సీలు ప్రాజెక్టును సక్రమంగా పూర్తి చేయడంలో విఫలమైయాయి. 8912 మంది లబ్ధిదారుల్లో అక్కడ నేడు ఉన్నవారు 2వేల మంది మాత్రమే. ఉన్న 2వేల మందికి తాగునీరు రాకపోవడంతో ట్యాకర్ల ద్వార కొంత మందికి నీటిని అందిస్తున్నారు. 5 రోజుల తాగునీరు రాకపోవడంతో రోడ్డుపైకి వచ్చి నిరసన చేశారు.

### అధ్వానంగా డ్రైనేజీలు

నీటి సమస్యతో పాటు, డ్రైనేజీ వ్యవస్థ అస్తవస్తంగా ఉండడంతో జ్వరాలు, అనారోగ్య సమస్యలతో బాదపడుతున్నారు. ఈ ప్రాంతాం నుండి ఆసుపత్రికి వెళ్ళాలంటే నరకంగా ఉంటుంది. కారణం పట్టణానికి వెళ్ళాంటే ఫ్లేఓవర్ బిడ్జి పనులతో రోడ్డు బురదకోయ్యగా ఉండడం, రైల్వే గేటు పడితే గంటల తరబడి ఉండాల్సి వస్తోందని ఆరోపిస్తున్నారు. టిడ్కో కాలనీలో ప్రభుత్వం వెంటనే ప్రాదమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు, పోలీసు స్టేషన్ ఏర్పాటు చేస్తే కనీసం అక్కడ ఉండే ప్రజలకు రక్షణగా ఉంటుందని వామపక్ష నాయకులు అధికారుల దృష్టికి తీసుకు వెళ్ళినప్పటికి చర్యలు తీసుకోకపోవడం కోసం మేరుపు. ఎమ్మెల్యే గెలిచిన వెనిగండ్ల రాము టిడ్కో కాలనీలో తాగునీరు అందించేందుకు అ ప్రాంతంలోనే ప్రత్యేకంగా కనీసం 30 ఎకరాలలో నూతనంగా పంపుల చెరువును ఏర్పాటు చేసి, యువకులు చెడు వ్యసనాలకు దూరం చేసేలా, అ ప్రాంతంలో క్రీడల కోసం పార్కు, కాలనీ వాసుల రక్షణ కోసం పోలీసు స్టేషన్ ఏర్పాటు, ప్రాథమిక అరోగ్య కేంద్రలు ఏర్పాటు చేసి, శానిటేషన్ కోసం ప్రతేక సిబ్బంది, మౌళిక వసుతులు ఏర్పాటు, చేస్తేలా రాష్ట్ర ప్రభుత్వతో మాట్లాడి నిధులు తీసుకువస్తే ప్రజలకు మేలు చేసిన నాయకుడు అవుతారని కాలనీ వాసులు కోరుతున్నారు.

## వీఆర్వో సంతకాల ఫోర్జరీ కేసు ఏమైంది?

**విశాలాంధ్ర-పమిడిముక్కల:** మండలంలో గ్రామ రెవెన్యూ అధికారుల సంతకాలు ఫోర్జరీ చేసి ఆ భూమిని రిజిస్ట్రేషన్ జరిగిన విషయంపై అప్పటి తహశీల్దార్‌కి ఫిర్యాదు చేసి మూడు సంవత్సరాల గడిచినా చర్యలు లేవంటూ జిల్లా ఎస్పీ కి సామాజిక కార్యకర్త జంపాన శ్రీనివాస గౌడ్ ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. సోమవారం జంపాన మాట్లాడుతూ 2021 సంవత్సరంలో ప్రభుత్వ భూములను కొంత మంది స్థానిక వీఆర్వోల సంతకాలు ఫోర్జరీ చేసి ఉయ్యూరు రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేశారని ఆ సమయంలో అప్పటి తహశీల్దార్ కి సదరు విషయం పై 3-6-21న ఫిర్యాదు చేయగా ఆయన పోలీసు కేసు పెట్టారని దీనిపై పోలీసులు ఎఫ్ఐఆర్ నెం.134/21 కేసు కట్టారు గాని మూడు సంవత్సరాల అవుతున్నా చర్యలు లేవని గ్రీవెన్స్ సెల్ కి జిల్లా కలెక్టర్ ద్వారా ఎస్పీ కి సదరు కేసుపై విచారణ చేసి చర్యలు తీసుకోవాలని వినతిపత్రం సమర్పించినట్లు జంపాలా తెలిపారు.

## ఎండిపోతున్న వరి పొలాలు

**విశాలాంధ్ర-కూచిపూడి :** భారీ వర్షాలు, వరదలతో కృష్ణా నది పరవళ్లు తొక్కుతూ కృష్ణా ప్రవాహం ఉధృతంగా మారిన ఈ తరుణంలో కృష్ణా జిల్లాలోని మొవ్వమండలం లోనే వేములమడఆయకట్టులోని పలు నారుమడులు, నాటు వేసిన పొలాలుబీటలువారి ఎండిపోతున్నాయి. ఈ పరిస్థితులలో తమ మొర ఆలకించేనాధుడేకనపడటం లేదని రైతులుఆందోళనవ్యక్తం చేస్తున్నారు. భీమనది డ్రెన్ పరిధిలో వేములమడ రెగ్యులేటర్ కింద సాగయ్యే పొలాల పరిస్థితి ఈ విధంగా ఉంది. ఒకపక్క జిల్లాలో కొన్ని చోట్ల వరద నీటితో కొట్టుమిట్టులాడుతుంటేఈ ప్రాంతంలో చుక్క నీరు కూడా లేకపోవడం పట్ల రైతులు గగ్గోలు పెడుతున్నారు. నీటిపారుదల శాఖ అధికారులు దీనిపై దృష్టిసారించ(లే)క పోవటంతో ఈ పరిస్థితి సంభవిస్తుందని రైతులు తమ గోడువెళ్ళబోసుకున్నారు. 2019 ఆగస్టు సమయంలో ఇదేవిధంగా సాగు నీటి సమస్య తలెత్తితే ధర్నాలు చేసి పోరాడితేకానిసాగునీరు విడుదల చేసిన సంగతిని ప్రస్తావిస్తూ తిరిగి పోరాటాలు చేయాల్సి వస్తుందేమోనని పేర్కొంటున్నారు.

## ద్రోణవల్లి చిరస్మరణీయుడు

**విశాలాంధ్ర-పమిడిముక్కల:** కామ్రేడ్ ద్రోణవల్లి సత్యప్రసాద్ సేవలు మరువలేమని ఆయన జీవితం పేద ప్రజల సంక్షేమం కోసం పాటుపడి పోలీసుల తూటాలకు బలయ్యారని కామ్రేడ్ గొట్టిపాటి నాగేశ్వరరావు అన్నారు. సోమవారం మామిళ్ళపల్లి గ్రామంలో కామ్రేడ్ ద్రోణవల్లి సత్యప్రసాద్ జ్ఞాపకార్థం నిర్మించిన స్థూపం వద్ద ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా విశ్రాంత ఉద్యోగి గొట్టిపాటి సత్యప్రసాద్ మాట్లాడుతూ గతంలో ఈ ప్రాంతం గన్నవరం ఫిర్కాగా ఉండేదని ఆ సమయంలో సత్యప్రసాద్ పేద ప్రజల సంక్షేమానికి విశేష కృషి చేశేరాని, సంస్మరణ సభ వీరంకిలాకు డాక్టర్ గద్దే వెంకట కృష్ణారావు బాధ్యతగా చేసేవారని వారి అనంతరం ఆ లోటు భార్య గద్దె తారాలీల తీరుస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో దండమూడి సత్యప్రసాద్, సీపీఐ నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలు పరిష్కరించాలి : ఆర్డీఓ వాణి

**విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం :** నగరంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం మీకోసం కార్యక్రమం నిర్వహించారు. వివిద ప్రాంతాలనుండి వచ్చిన ప్రజల నుండి ఆర్‌డీఓ ఎం. వాణి అర్జీలు స్వీకరించారు. ప్రజల నుండి వచ్చే అర్జీలను సకాలంలో పరిష్కరించాలని జిల్లా రెవెన్యూ అదికారి ఇంచార్జ్ శ్రీదేవి అదికారులకు సూచించారు. పెనమలూరు మండలం కానూరుకు చెందిన అబ్దుల్ షాకీర, పామర్రు మండలం జమీ గొల్వేపల్లి గ్రామానిక చెందిన కొల్లి గోపాలకృష్ణ, బందరు మండలం బుద్దాలపాలెం గొల్లగూడెం కు చెందిన చలంకుర్తి పాండురంగారావు, జిల్లాలో శివారు ప్రాంతాలకు సాగునీరు అందించాలని అర్జీలు సమర్పించారు. డీఆర్ఓ అధికారులతో మాట్లాడుతూ మీకోసం కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన అర్జీలను గడువు దాటకుండా పరిష్కరించాలని, ముఖ్యమంత్రి కార్యాలయం నుండి వచ్చు అర్జీలపై దృష్టి సారించాలని అన్నారు. కోర్టు దిక్కరణ కేసుల్లో కౌంటర్స్ ఫైల్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బాపిరాజు, సర్వే ఏడి మనీషా త్రిపాఠి, ఆర్టీసీ డీఎం. పెద్దిరాజులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై జాగ్రత్తలు తీసుకోవాలి

**విశాలాంధ్ర-బంటుమిల్లి :-** సీజనల్ వ్యాధులు రాకుండ వైద్యాధికారులు జాగ్రత్తలు తీసుకొవాలని ములపర్రు గ్రామ సర్పంచ్ బొడ్డు మంగమ్మ అన్నారు. ములపరు సర్పంచ్ బొడ్డు మంగమ్మ సహకారంతో సోమవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పెద తుమ్మిడి వైద్యాధికారి డాక్టర్ కె సువర్చల పర్యవేక్షణలో ముందు జాగ్రత్త చర్యగా సీజనల్ వ్యాధులు మలేరియా, డెంగీ, చికెన్ గున్యా, బోదకాలు వంటి కీటక జనిత వ్యాధులు రాకుండ, జ్వరాలు నియంత్రణకు ములపరు పంచాయతీ పరిధిలో అబెట్ పిచికారి చేయించారు. బ్లీచింగ్ పౌడర్ చల్లించడం వంటి చర్యలు చేపట్టడం జరిగింది. అదేవిధంగా దోమల లార్వా పెరగకుండా పాత టైర్లు, నిల్వ ఉన్న నీటిని, తొలగించడం జరిగింది. గ్రామంలో వైద్య ఆరోగ్య సిబ్బంది ప్రతి ఇంటికి వెళ్లి మలేరియా, డెంగు, బోదకాలు వంటి జ్వరాలు రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి గ్రామస్తులకు అవగాహన కల్పించడం జరిగింది,కాచి చల్లార్చిన నీటిని త్రాగమని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని, నిల్వ ఆహార పదార్థాలను తినవద్దు అని, ఈగలు, దోమలు పెరగకుండా మురుగు నీరు నిలవ లేకుండా చూడాలని అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బొడ్డు నాగరాజు , హెల్త్ సూపర్ వైజర్ ఎం ఏసుదాసు,ఎ ఎన్ ఎం రజిని, హెల్త్ అసిస్టెంట్ యునస్, రాజారావు, ఆశా కార్యకర్తలు, మంగమ్మ, రాజేశ్వరి పాల్గొన్నారు.

## ప్రజలకు ఉత్తమ సేవలు : తహశీల్దార్ వనజాక్షి

**విశాలాంధ్ర-చల్లపల్లి :** ప్రజలకు ఉత్తమ సేవలు అందిస్తామని నూతన తహసీల్దార్ డీ.వనజాక్షి అన్నారు. సోమవారం చల్లపల్లి తహసీల్దార్ కార్యాలయంలో నూతన తహసీల్దార్ వనజాక్షి బాధ్యతలు చేపట్టారు. ఆమెకు డీటీ కుమార్ బాధ్యతలు అప్పగించారు. కార్యాలయ ఉద్యోగులు, వీఆర్ఓలు, వీఆర్ఏలు స్వాగతం పలికి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వనజాక్షి మాట్లాడుతూ రెవిన్యూ సేవలు వేగవంతం చేస్తామన్నారు. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా పని చేస్తామన్నారు.

## కళ్యాణ మండపంకు స్థలం కోసం వినతి

**విశాలాంధ్ర-కూచిపూడి :** మొవ్వమండలం కోసూరు గ్రామంలో నిర్మించే అయ్యప్ప స్వామి కళ్యాణ మండపానికి స్థలం కేటాయించవలసిందిగా గ్రామస్తులు కోరుతూ అర్జీని తాసిల్దార్.కె.మస్తాన్ రావుకు దాఖలు చేశారు. తాసిల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించే మీకోసం కార్యక్రమంలో భాగంగా ఆ గ్రామానికి చెందిన మురారి శ్రీనివాసరావు, మేకా విజయబాబు, దళపతిరావుశ్రీనివాసరాజు, చౌటపల్లివాసు, జొన్నలగడ్డ నాగ మురళీకృష్ణ, జూపూడి మురళీకృష్ణ, తాతా శ్రీనివాసరావు దాఖలు చేశారు. గ్రామంలోని అన్ని కులాల వారికి ఉపయోగపడే విధంగా రూపొందించే ఈ కళ్యాణ మండపానికి తాముకమిటీగాఏర్పడ్డామనిగ్రామంలో స్థలాన్ని మంజూరు చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ సిహెచ్ గోపాలరావు పాల్గొన్నారు

### దోమల నివారణకు చర్యలు

**విశాలాంధ్ర-కూచిపూడి :** గ్రామాలలో వైరల్ జ్వరాలు ఉధృతమవ్వడంతో గ్రామపంచాయతీలు శానిటేషన్, దోమల నివారణ మందులు చల్లించే పనిలో నిమగ్నమైనాయి. దీనిలో భాగంగానే మొవ్వ మండలం బార్లపూడిలో సోమవారం ఎబిట్ దోమల నివారణ మందునుఫోగింగ్ మిషన్ ద్వారా పొగరూపంలో చల్లించారు. గ్రామ సర్పంచ్ కాకానిలీలావెంకటప్రసాద్ పర్యవేక్షణలో కార్యదర్శికుంభా వీరాంజనేయులు గ్రామంలోని అన్ని బజార్లలో చల్లించారు.

## పాఠశాలల కమిటీ ఎన్నికలకు సర్వవ సిద్ధం

**విశాలాంధ్ర-కూచిపూడి :** ఈనెల 8వ తేదీన జరిగే స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ఎన్నికలకు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సర్వం సిద్ధం చేశారు. మొవ్వ మండలంలోని 46 ఎంపీ ఎలిమెంటరీ పాఠశాలలు, మూడు ఎంపీ యూపీ పాఠశాలలు, 8 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, ఒక ఎయిడెడ్ హై స్కూలు లలో జరిగే ఎన్నికలలో ఒకటి నుండి తొమ్మిదవ తరగతి వరకు చదువుకునే 4500 మంది పిల్లల తల్లిదండ్రులు పాల్గొనే అవకాశం ఉంది. దీనికోసం పాఠశాలలో పిల్లలతో తల్లిదండ్రులకు ఎన్నికలలో పాల్గొనాల్సిందిగా కోరుతూ ఆహ్వానాలు పంపించారు. కూచిపూడి శ్రీ సిద్దేంద్ర జిల్లా పరిషత్ ఓరియంటల్ హైస్కూల్లో 180 మంది పిల్లల పేరెంట్స్ ఎన్నికలలో పాల్గొంటారని ఇంచార్జ్.హెచ్ఎం జీవి సత్యప్రసాద్ పేర్కొన్నారు.



## పారిశుద్ధ్య పనులు ముమ్మరం

**విశాలాంధ్ర-అవనిగడ్డ :** పంచాయితీ పరిధిలో పారిశుద్ధ్య పనులను ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా గ్రామంలో ముందస్తు చర్యలు తీసుకోవాలని శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్ హెచ్చరికలు ఇప్పటికే జారీ చేసి ఉన్నారు. డయేరియా వంటి సీజనల్ వ్యాదులు వ్యాపించకుండా పంచాయితీ పరిధిలోని అన్ని రహదారులలో మురుగును తొలగించే ఏర్పాటు చేసి బ్లీచింగ్, సున్నం వంటివి చల్లే ఏర్పాట్లు పంచాయితీ కార్యదర్శి తోట శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరుగుతుండగా ఇన్‌చార్జ్ ఈఓపిఆర్‌డి కమ్మిలి సుందరి సోమవారం అవనిగడ్డ సివారు తిప్పాలం హరిజనవాడ లో జరుగుతున్న పనులను పర్యవేక్షించారు.

## పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికల షెడ్యూల్

**విశాలాంధ్ర-గుడ్లవల్లేరు:** స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో సోమవారం మండల విద్యాశాఖాధికారులైన జగన్మోహనరావు, గోపాలరావు అధ్యక్షతన మండలంలోని ప్రాథమిక, ఉన్నత ప్రాథమిక, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారులు ఉపాధ్యాయులతో మాట్లాడుతూ ఈ నెల 8వ తేదీన పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలను అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సక్రమంగా ఎటువంటి అభ్యంతరాలు లేకుండా సజావుగా నిర్వహించాలని సూచించారు. అలాగే మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని, పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి కోరారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని అలాగే ఉపాధ్యాయులు కూడా సమయపాలన పాటించాలని దాని ద్వారా విద్యార్థులకు క్రమశిక్షణ అలవరచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుడ్లవల్లేరు మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి డి. కృష్ణవేణి, గుడ్లవల్లేరు మండల డిప్యూటీ తహశీల్దార్ కనకదుర్గ పాల్గొన్నారు.

## ఈ- పంట నమోదు చేయించుకోవాలి

**విశాలాంధ్ర-పమిడిముక్కల:** ప్రస్తుత ఖరీఫ్ సీజన్ కి రైతులందరూ ఇ- పంట నమోదు రైతు సేవా కేంద్రాల్లో నమోదు చేసుకున్న వారికే ప్రభుత్వ పథకాల వర్తిస్తాయని మండల వ్యవసాయాధికారి ఎస్.గణేష్ రెడ్డి అన్నారు.సోమవారం పమిడిముక్కల రైతు సేవా కేంద్రం ద్వారా గుర్రాలంక లో పంట నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ వ్యవసాయ సహాయకులు ద్వారా తమ పొలాల్లో వరి పంట, మిగతా ఏ పంట వేసిన వివరాలును సెప్టెంబర్ 15 వ తేదీ లోపు నమోదు చేయించుకోవాలని తెలిపారు. అలా నమోదైన రైతులవి మాత్రమే ప్రభుత్వం ద్వారా ధాన్యం కొనుగోలు,పంట నష్టం ప్రధాన మంత్రి ఫసల్ భీమా యోజన అన్నదాత సుఖీభవ, సున్నా వడ్డీ తదితర ప్రభుత్వ పథకాలకు అర్హులవుతారని తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు తెల్లాకుల సుజని,రైతు కోగంటి శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

## సాగునీటి కోసం రోడ్డెక్కిన రైతులు

**విశాలాంధ్ర-కూచిపూడి :** పోసుకున్న నారుమడులు నీరందకఎండిపోతున్నా,వరి నాట్లు వేసిన పొలాలు సాగునీరులేకబీటలు వాడుతున్నా సాగునీటి విడుదల కోసం నీటిపారుదల శాఖ అధికారులు కుంటి సాకులతో చేస్తున్న తాత్సారంపై ఆగ్రహించిన రైతన్నలు రోడ్డెక్కిన సంఘటన సోమవారం మధ్యాహ్నం సంభవించింది. మొవ్వ మండలంలోని వేములమడ గ్రామంలో రైతులు ఎండిపోయినవరినారును పట్టుకొని గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద రాస్తారోకో చేస్తూ తమ నిరసన వ్యక్తం చేశారు. రైతులకు కృష్ణాజిల్లా కౌలు రైతు సంఘం కార్యదర్శి, సహాయ కార్యదర్శులు పంచకర్లరంగారావు,శీలం నారాయణరావులురాస్తారోకో చేస్తున్న రైతులకు సంఘీభావం తెలిపారు. రైతు సంఘ నేత, కౌలు రైతు వద్దే వెంకటేశ్వరరావువినూత్నంగా అర్థ నగ్న ప్రదర్శనతో రోడ్డుపై పడుకుని తన నిరసన తెలిపారు. ఈయనతోపాటు 50 నుంచి 60 మంది రైతులు రాస్తారోకో లోపాల్గొన్నారు రైతులకు మద్దతుగా ఎంపీటీసీ సమ్మెట ఆంజనేయులు, సర్పంచ్ వేములమడ సీతారామయ్య నిలిచారు. రాస్తారోకో సమాచారం తెలుసుకున్న తాసిల్దార్ కే. మస్తాన్ రావు సాగునీటి విషయంపై రైతులతో చర్చించి భీమునదిడ్రెన్ పై గల రెగ్యులేటర్ కి వచ్చే విధంగా తగు చర్యలు చేపడతారని హామీ ఇవ్వటంతో రాష్ట్ర విరమించారు. అలాగే రాస్తారోకో చేస్తుండటంతో ట్రాఫిక్ ఆగిపోయిన సమాచారం తెలుసుకున్న కూచిపూడి ఎస్సై టి శ్రీనివాస్ వచ్చి రైతులతో మాట్లాడి వారి సమస్యను తెలుసుకున్నారు. వీరంకి సెక్షన్ ఏఈ కే. సత్యనారాయణ వచ్చి రెండు రోజులలో పూర్తిగా నీరు మీ పొలాలకు అందే విధంగా చర్యలు తీసుకుంటానని ఇచ్చిన హామీతో రైతులు ఉపశమనం పొందారు. అనంతరం రైతులు, అధికారులు రెగ్యులేటర్ దగ్గర డ్రెన్ పరిస్థితి, కొండవరం వద్దగల పంట కాలవల్లే దగ్గర స్థితిగతులను పరిశీలించారు.

## గ్రామాల్లో పెరుగుతున్న 'డెంగీ' జ్వరాలు

**విశాలాంధ్ర-కూచిపూడి :** గతంలో ఎన్నడూ లేని విధంగా జ్వరాలు ప్రబలుతుండటంతో గ్రామాలలో భయాందోళనలు పెరిగాయి. 2021 వ సంవత్సరంలో కరోనా విజృంభించిన మాదిరిగానే ఈ ఏడాది దరిదాపు జూన్ నెల నుంచి వైరల్ ఫీవర్స్పెరిగాయి. అలాగే డెంగ్యూ జ్వరాలు సైతం పెరగడంతో పలు ఆస్పత్రులలో పడకలు ఖాళీ లేకుండా పోతున్నాయి. ఈ జ్వరాలు కుటుంబంలో ఒకరికి వస్తే మిగిలిన వారికి కూడా వ్యాప్తి చెంది రోగుల జేబులు ఖాళీ చేయిస్తున్నాయి.మొవ్వ మండలంలోని ఇంచుమించు 21 గ్రామాలలో ఇదే పరిస్థితి కనబడుతోంది. గాలిపాటున పెరుగుతున్న జ్వరాలతో ప్రజలు ఆందోళనలో కొట్టుమిట్టులాడుతున్నారు. గ్రామాలలో ప్రథమ చికిత్స కేంద్రాల నిర్వహించే కొంతమంది వైద్యులు రోగుల ఇళ్లవద్దకేవచ్చివైద్య సేవలు అందిస్తున్నారు. జ్వరాలు వచ్చిన రోగులు ప్రభుత్వ వైద్యాధికారులదగ్గరకు వెళ్ల(లే)క గ్రామాలలో పేరు ప్రఖ్యాతలు పొందిన ఆర్ఎంపీ వైద్యుల దగ్గరికే వెళ్లి చికిత్సలు చేయించుకోవడానికి ఆసక్తి ఘనపరుస్తున్నారు. ప్రైవేట్ ఆస్పత్రులలోగతనెలలో గల ఉధృతి తగ్గినా రోగులతో ఆస్పత్రులుసందడిగానే ఉంటున్నాయి. కూచిపూడి రవి ప్రకాష్ సిలికానాంధ్ర సంజీవని వైద్యాలయంలో ప్లేట్ లెట్స్(డెంగ్యూ) తగ్గినజ్వర బాధితుల సంఖ్య అధికంగా ఉన్నట్లు సమాచారం. కాగా గ్రామపంచాయతీలు గ్రామాలలో పెరుగుతున్న జ్వరాలను దృష్టిలో ఉంచుకొని ఎప్పటికప్పుడు శానిటేషన్, దోమల నిర్మూలనా మందు సిబ్బందితో చల్లిస్తున్నా జ్వరాలు మాత్రం తగ్గే తగ్గుముఖం పట్టడం లేదు. వీటిపై జిల్లాస్థాయి వైద్యాధికారులు దృష్టి సారించాల్సిన ఆవశ్యకత ఉందని పరిశీలకులు భావిస్తున్నారు.

## ఎత్తిపోతల పథకాలను నిర్వీర్యం చేశారు

**విశాలాంధ్ర-కంచికచర్ల:** రాష్ట్రాన్ని పునరుజ్జీవింపజేసే దిశగా కూటమి సర్కారు శరవేగంగా అడుగులు వేస్తోంద ని నందిగామ ఎమ్మెల్యే తంగిరాలసౌమ్య అన్నారు.విభజన గాయాల నుంచి కోలుకునే దశలో మాజీ సీఎం జగన్ చేసిన విధ్వంసం నుంచి బయటపడ డానికి కూటమి ప్రభుత్వం సీఎం చంద్ర బాబు నాయుడు సర్వశక్తులూ ఒడ్డు తున్నారని పేర్కొన్నారు.సోమవారం కంచికచర్ల మండలం గండేపల్లిలో కీసర ఎత్తిపోతల పథకం పనులను ప్రారం భించారు.స్థానిక సెంతిని సంస్థ వారు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఎత్తిపో తల పథకం మరమ్మతు పనులకు 25 లక్షల రూపాయలను అందించడం అభినందనీయమని అన్నారు.అంతే కాకుండా కేసర నుండి గండేపల్లి వరకు ఉన్న రోడ్డుని అభివృద్ధి చేయట కొరకు ముందు కొచ్చిన సెంటిని యాజమాన్యా న్ని ప్రత్యేకంగా అభినందన అభినంది స్తున్నట్లు అదేవిధంగా ప్రభుత్వం నుండి తప్పనిసరిగా సహకారం కంపెనీకి కూడా ఉంటుందని పేర్కొన్నారు. గతంలో స్కీం అభి వృద్ధికి రైతు నాయకులు మందడ పు పేరయ్య, రైతులు తోడ్పడ్డారని ఈ సందర్భంగా గుర్తు చేశారు.గత పాలకు లు కనీస పనులు కూడా చేయకుండా మోటార్లను ధ్వంసం చేసి ఎత్తిపోతల పథకాలను భ్రష్టు పట్టించారని ఈ సందర్భంగా వైసీపీ నేతలపై ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ నిర్లక్ష్యానికి కారణం నాటి వైఎస్ జగనేనని ఎమ్మెల్యే తంగి రాల సౌమ్య మండిపడ్డారు.ఇది ఏమైనా కూటమి ప్రభుత్వం మంత్రి చంద్రబాబు నాయుడు మళ్లీ ఏపీకి పూర్వవైభవాన్ని తీసుకువచ్చేలా పనులను పరుగులు పెట్టిస్తున్నారని రైతుల హర్షధ్వానాల మధ్య సౌమ్య వ్యక్తం చేశారు.అధికారు లు,కూటమి నాయకులు,రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## తహశీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన అబ్దుల్ రెహమాన్

**విశాలాంధ్ర-పెడన :** పెడన మండల తహసిల్దార్ గా అబ్దుల్ రెహమాన్ మస్తాన్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయనకు తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది స్వాగతం పలికారు. అనంతరం మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్, వీఆర్వోలు, వీఆర్ఏలు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. అనంతరం తహసిల్దార్ మస్తాన్ మాట్లాడుతూ మండలంలోని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. తాసిల్దార్ ను అభినందించిన వారిలో ఆర్ ఐ మణికుమార్, వీఆర్వోల అధ్యక్షుడు గోవింద్, ప్రసాద్, రామ దాసు, అంకాలరావు తదితరులు ఉన్నారు.

## కాలువలో పడి మెకానిక్ మృతి

**విశాలాంధ్ర-గుడివాడ :** స్థానిక పామర్రురోడ్డులోని పెద కాలువలో సోమవారం ప్రమాదవశాత్తు జారిపడి బైక్ మెకానిక్ బండి ప్రేమ్‌కుమార్ (26) మృతి చెందాడు. సేకరించి వివారల ప్రకారం బండి ప్రేమ్‌కుమార్ ఫిట్స్ వ్యాధితో బాధపడుతున్న కుటుంబ సభ్యులు తెలిపారు. టూ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఐటిఐలో మూడవ విడత అడ్మిషన్‌లకు దరఖాస్తులు

**విశాలాంధ్ర-గుడివాడ :** ఐటిఐలో ఎస్ఎస్సీ, 8వ తరగతి పాస్ అయినా అభ్యర్థులు మూడవ విడుత అడ్మిషన్స్‌ల కొరకు దరఖాస్తు చేసుకోవలని కె.బి.ఆర్ ప్రభుత్వ శిక్షాణ సంస్థ ప్రిన్సిపాల్ కన్వీనర్ ఎల్ గౌరిమణి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ ఐటిఐలో ఎస్ఎస్సీ, 8వ తరగతి పాస్ అయినా చేరే అభ్యర్థులు మూడవ విడుత అడ్మిషనల కొరకు ఈ నెల 26వ తేదిలోపు అన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవలన్నారు. ఈ నెల 27వ తేదిలోపు రిజిస్ట్రేషన్‌ను అప్రువల్ చేయించుకోవలన్నారు. ఈ నెల 29, 31 తేదిలో స్థానిక కె.బి,ఆర్ ప్రభుత్వ ఐటిఐలో జరిగే కౌన్సిలింగ్‌ను సద్వినియెగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ కన్వీనర్ ఎల్ గౌరిమణి తన ప్రకటనలో కోరారు. వివారములకు ఈ క్రింది నంబర్లును సంప్రదించాలని, 08674 - 295953, 8297574757, ఫోనులో సంప్రదించవచ్చునన్ని ప్రన్సిపల్ గౌరిమణి తెలిపారు.

# నీటి హక్కులు కాపాడాలి

విశాలాంధ్ర-విజయవాడ: ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర వ్యాప్త పిలుపులో మేరకు కృష్ణా, గోదావరి నదీ జలాల పునః పంపిణీ ద్వారా ఆంధ్రప్రదేశ్ నీటి హక్కులను కాపాడాలని కోరుతూ ఎన్టీఆర్ జిల్లా విజయవాడలోని కలెక్టర్ కార్యాలయంలో సోమవారం జిల్లా రెవెన్యూ ఆఫీసర్ శ్రీనివాసరావుకి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ కౌలురైతుల సంఘం ప్రధాన కార్యదర్శి పి.జమలయ్య,ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం ఉపాధ్యక్షులు మల్నీడు యల్లమందారావు ,ఆంధ్రప్రదేశ్ కౌలురైతుల సంఘం జిల్లా అధ్యక్షులు బుడ్డిరమేష్, ఉపాధ్యక్షులు పెయ్యల వెంకటేశ్వరరావు,జిల్లా రైతుసంఘం నాయకులు జి.దేవరాజు, పర్చూరి అజయ్ ,చెరుకూరి కుటుంబరావు, గుంజె వెంకయ్య తదితరలు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ వినతిపత్రాన్ని ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడుకి పంపించి బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్‌కు నివేదించాలని కోరారు. అనంతరం కలక్టరేట్ వద్ద జమలయ్య విలేకర్లతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ విభజన చట్టం-2014, గత ట్రిబ్యునల్ వారి తుది ఉత్తర్వులకు వ్యతిరేకంగా ఏ విధమైన అనుమతులు లేకుండా తెలంగాణ ప్రభుత్వం నిర్మిస్తున్న, నిర్మించాలని తలపెట్టిన ప్రాజెక్టులు ముఖ్యంగా పాలమూరు- రంగారెడ్డి ఎత్తిపోతల పథకం, దిండి ప్రాజెక్టు, కల్వకుర్తి ఎత్తిపోతల పథకం: పేస్-2 తదితర ప్రాజెక్టుల నిర్మాణం వలన దిగువ రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌కు జరిగే నష్టాలను ట్రిబ్యునల్ దృష్టికి తీసుకు వెళ్ళాలని విజ్ఞప్తి చేశారు. శ్రీశైలం ప్రాజెక్టు దిగువన నాగార్జునసాగర్ ఎడమ కాలువ నుండి తెలంగాణా 99 టీఎంసీల నీటిని ఆంధ్రప్రదేశ్ 33 టీఎంసీల నీటిని వినియోగించుకోవాల్సి ఉన్నప్పటికీ మన రాష్ట్రానికి రావాల్సిన 33 టీఎంసీల నీరు రాకపోవటం వలన 3,4 జోన్లకు ఏ సంవత్సరంలో కూడా నీరు అందని పరిస్థితి ఏర్పడుతుందని దీనివల్ల రైతాంగం నష్టపోతున్నారని తెలిపారు. ఎగువ రాష్ట్రాలైన మహారాష్ట్ర,కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాలు వర్షపు నీటిని నిలువ చేసుకోవడం వలన ఏపీకి సకాలంలో నీరు లభించని పరిస్థితి ఏర్పడి తాగునీటికి, సాగునీటికి ఇబ్బందులు ఏర్పడుతున్నాయన్న అంశాన్ని ట్రిబ్యునల్ దృష్టికి తీసుకెళ్లాలని విజ్ఞప్తి చేశారు. గోదావరి నీటి పంపిణీ విషయం చర్చించేందుకు ఉభయ రాష్ట్రాల మధ్య ప్రత్యేక ట్రిబ్యునల్ ఏర్పాటు చేయాలని కోరారు. ప్రతి సంవత్సరం పులిచింతల ప్రాజెక్టులో 30.23 టీఎంసీల నీరు నిలువ ఉండేలా నిర్ణయించి అమలు చేయాలని సూచించారు. ప్రతి ఏడాది కృష్ణా డెల్టాకు జూన్ నెల మొదటి వారంలో నారుమళ్లు పెంచుకోవడానికి నీటిని విడుదల చేసి డెల్టాలోని కాలువలకు నీరు అందించే విధంగా విధివిధానాలను రూపొందించాలని కోరారు. డెల్టా ప్రాంతంలోని సుమారు 70 లక్షల మంది ప్రజల తాగునీటి అవసరాలకు మార్చి నుండి జూన్ వరకు నాగర్జున సాగర్ నుంచి నీటిని విడుదల చేసే ఏర్పాటు చేయాలని, నాగర్జున సాగర్, పులిచింతల ప్రాజెక్టులలో విద్యుత్ ఉత్పత్తిని, వ్యవసాయ, సాగునీటి అవసరాలను బట్టి అనుసంధానించాలని, ప్రతి సంవత్సరం మార్చి నుండి జూన్ నెల వరకు విద్యుత్ ఉత్పత్తి నిలుపుదల చేయాలని కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవ తీసుకొని పై అంశాలను చర్చించేందుకు రాజకీయ పార్టీలు, రైతు సంఘాలు, సాగునీటి రంగనిపుణలతో సమావేశం నిర్వహించగలరని కోరారు.

## సత్యం అమ్మవారి హుండీ లెక్కింపు

విశాలాంధ్ర-నందిగామ: అంబారుపేటలోని సత్యమ్మ అమ్మవారి దేవస్థానం హుండీలను నందిగామ డివిజన్ దేవాదాయశాఖ ఇన్‌స్పెక్టర్ పి.ఫణికుమార్ పర్యవేక్షణలో దుర్గ శివ సాయి సేవాదళ్ సభ్యుల సమక్షంలో తెరచి లెక్కించారు. 39 రోజులకు మొత్తం రూ.6,01,670 ఆదాయం వచ్చినట్టు ఆలయ కార్యనిర్వహణ అధికారి పి.సీతారామయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## బాధ్యతలు స్వీకరించిన సీఐలు

విశాలాంధ్ర -విజయవాడ (క్రైమ్): నగరంలోని మూడు స్టేషన్లకు నూతన సీఐలు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. వారిలో మాచవరం సీఐగా ప్రకాష్, పటమట సీఐగా వి.పవన్ కిషోర్, నున్న సీఐగా కృష్ణమోహన్ ఉన్నారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సీఐలకు ఆయా స్టేషన్ల ఎస్ఐలు, సిబ్బంది సాదర స్వాగతం పలికి అభినందనలు తెలిపారు.

# విశాలాంధ్ర ఎన్టీఆర్ జిల్లా

## విశాఖలో లక్షల మందితో భారీ ర్యాలీ

విశాలాంధ్ర-తిరువూరు : విశాఖపట్నంలో సెప్టెంబర్ 1, 2, 3 తేదీల్లో జరుగుతున్న ఏఐటీయూసీ జాతీయ సమావేశాలను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జాతీయ సమావేశాల వాల్‌పోస్టర్‌ను సోమవారం సీపీఐ సుంకర వీరభద్రరావుభవన్‌లో ఆటో కార్మికులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా నియోజకవర్గ అధ్యక్షులు ఎస్ కే నాగుల్ మీరా (కార్పెంటర్) మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఆ విధానాలపై చర్చించి తగు నిర్ణయాలకు విశాఖపట్నంలో మూడు రోజులు పాటు ఆల్ ఇండియా సమావేశాలు కార్మిక వర్గ సంఘ సమావేశాలు నిర్వహిస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా మూడవ తేదీన విశాఖపట్నంలో లక్షలాదిమంది కార్మికులతో ర్యాలీ బహిరంగ సభ నిర్వహిస్తారని, కార్మికుల సమస్యలపై కార్యక్రమాలకు రూపొందిస్తున్న బహిరంగ సభకు ఎన్టీఆర్ జిల్లాలో ఉన్న అనేకమంది కార్మికులు పాల్గొని బహిరంగ సభను జయప్రదం చేయాలని ఏఐటియుసి వాల్ పోస్టర్ను విడుదల చేశారు. ఈ కార్యక్రమాల్లో పట్టణ కార్యదర్శి మాలపాటి ఉదయ్, ఆటో కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

## తల్లి పాలు బిడ్డలకు శ్రేష్టం

విశాలాంధ్ర-జగ్గయ్యపేట : ఈ నెల 1 నుండి 7 వరకు జరిగే తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా సోమవారం గర్భిణీలు, బాలింతల గృహ సందర్శన కార్యక్రమాన్ని అంగన్వాడీ కార్యకర్తలు నిర్వహించారు. ఐసీడీస్ సీడీపీఓ లక్ష్మీభార్గవి ఆదేశాలు మేరకు తల్లిపాలు ఇవ్వడాన్ని మెరుగు పరచడంలో వారి పాత్రలపై తల్లులు, భర్తలు, కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వార్డులో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 12,13,14 వార్డుల అంగన్వాడీ కార్యకర్తలు, 8వ సచివాలయ సిబ్బంది, ఎఎన్ఎమ్, ఆశాలు, తదితరులు పాల్గొన్నారు.

### ఏకొండూరులో...

విశాలాంధ్ర-ఏ కొండూరు : ఏ కొండూరు మండలం లోని రామచంద్ర పురం గ్రామంలో అంగన్వాడీ కేంద్రం లో సోమవారం అత్యంత ఘనంగా తల్లిపాల వారోత్సవాలు నిర్వ హించారు. ఐసీడీసీ సూపర్ వైజర్ సత్యవతి పర్యవే క్షణలో ఈ కార్య క్రమం జరిగింది. ఈ సందర్భంగా జి సత్యవతి మాట్లాడుతూ తల్లిపాల వా రోత్సవాలను వారం రోజులపాటు ని ర్వహిస్తున్నట్టు తెలిపారు. తల్లి పా లు బిడ్డకు ఎంత అవసరమో తెలియజేయడమే ఈ కార్య క్రమం ము ఖ్య ఉద్దేశం అని ఆమె చెప్పారు. ఏ కొండూరు సెక్టార్ సూపర్వైజర్ శివకుమారి అంగన్వాడికార్యకర్తులు సుజాత లక్ష్మీ పద్మా ఎ ఎన్ ఎమ్ లు హెల్త్ క్లినిక్ సిబ్బంది పిల్లలు తల్లులు పాల్గొన్నార.

# సచివాలయ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించండి

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : కూటమి ప్రభుత్వం తీసుకునే ప్రతి అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలను సచివాలయ ఉద్యోగులగా ఎల్లప్పుడూ ముందు ఉండి విజయవంతంగా పూర్తి చేసి ప్రభుత్వంకు మంచి పేరు తీసుకురావటానికి కృషి చేస్తామని,ప్రభుత్వం ప్రతిష్ఠాతకంగా చేపట్టిన పెన్షన్ పంపిణీ 1వ తేదీన 90 శాతంపైగా పంపిణీ చేసిన ఘనత తమకే దక్కుతుందన్నారు.ఇటువంటి ప్రాధాన్యత ఉన్న తాము గత కొంతకాలం నుండి ఉద్యోగులు ఎదుర్కొంటున్న పెండింగ్ సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకొవాలని ముఖ్యమంత్రి,ఉపముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేస్తున్నామని గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు తోటకూర కోటేశ్వరరావు తెలిపారు. సోమవారం గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సచివాలయ ఉద్యోగులకు రెండు నోషనల్ ఇంక్రిమెంట్లు ఇవ్వాలని కోరారు.సచివాలయ ఉద్యోగులకు ప్రొబేషన్ డిక్లరేషన్ ఆలస్యంగా చేయటం వలన తమకు రావలసిన బకాయిలన్ని మంజూరు చేయాలన్నారు. ప్రొబేషన్ డిక్లరేషన్ అయిన దగ్గర నుంచి జూనియర్ అసిస్టెంట్ పేస్కేల్ కల్పించాలి, సచివాలయ ఉద్యోగులకు పదోన్నతి ఛానల్ క్రియేట్ చేసి పదోన్నతులు కల్పించాలన్నారు. సచివాలయల్లో పనిచేస్తున్న వివిధ శాఖల ఉద్యోగుల సమస్యలపై, ఉన్నత స్థాయి అధికారులతో కమిటీ వేసి, సమస్యలన్నీ వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకొవాలన్నారు. అనంతరం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్ర అధ్యక్షులుగా తోటకూర కోటేశ్వరరావు,ప్రధాన కార్యదర్శి వై.రత్నం పుట్టి,కోశాధికారి టి.తిరుమలయ్య,సహాఅధ్యక్షులు ఎం.రమేష్‌బాబు,కార్యనిర్వాహక ఉపాధ్యక్షులు ఎస్.హరి, రవికుమార్ రెడ్డి, అశోక్ కుమార్, మోహన్ రావు తదితరులు ఉన్నారు.

## ప్రజల ఫిర్యాదులు పరిష్కరించాలి

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : ప్రజా సమస్యల పరిష్కారం వేదికలో వచ్చే ప్రతి సమస్యను క్షుణ్ణంగా పరిశీలించి తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని నగరపాలక సంస్థ అడిషనల్ కమిషనర్ డా.ఏ.మహేష్ అధికారులను ఆదేశించారు. నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలోని కమాన్ కంట్రోల్ రూమ్‌లో ఏడీజే సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక నిర్విహించి ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. కార్పొరేషన్‌లోని వివిధ శాఖలకు చెందిన సంబంధిత అధికారులు ఆ సమస్య పూర్తిగా తెలుసుకొని ఆ సమస్య త్వరగా పరిష్కారం అయ్యేవిదంగా తిరిగి సమస్యపై ఫిర్యాదు రాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో మొత్తం 36 ఫిర్యాదులు రాగా వాటిలో అత్యధికంగా పట్టణ ప్రణాళిక విభాగానికి-15 రాగా ఇంజనీరింగ్-8, ఎస్టాబ్లిష్మెంట్-3, రెవెన్యూ, జెడి అమృత్, వీఏయస్, ప్రజారోగ్యం-2, యుసీడీ, హార్టికల్చర్ ఒక్కో ఫిర్యాదు వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఎంసీ అడిషనల్ కమిషనర్ కేవీ.సత్యవతి, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పీ.రత్నవళి, చీఫ్ ఇంజనీర్ ఎం.ప్రభాకర్‌రావు, చీఫ్ సిటీ ప్లానర్ జీవీజీఎస్‌వీ.ప్రసాద్, హార్టికల్చర్ డిప్యూటీ డైరెక్టర్ రామ్మోహన్, డీఎఫ్ఓ అండ్ స్పోర్ట్స్ డైరెక్టర్ మాల్యాద్రి, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ బీ.సోమశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

### కలెక్టర్ కార్యాలయంలో..

ప్రజల నుంచి స్వీకరించిన అర్జీల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపినప్పుడే ప్రజా సమస్యల పరిష్కార వేదిక లక్ష్యం నెరవేరుతుందని, జిల్లా అధికారులు దీనిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా రెవిన్యూ అధికారి వీ.శ్రీనివాసరావు తెలిపారు. స్థానిక కలెక్టర్ కార్యాలయంలో డీఆర్వో సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక నిర్వహించి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన 140 మంది తమ ఫిర్యాదులను అందజేయగా వాటిలో 79 అర్జీలను స్వయంగా పరిష్కరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బత్తుల మృతికి సంతాపం

వెంకటేశ్వరరావు (ఫైల్)

విశాలాంధ్ర-విజయవాడ: ఉమ్మడి కృష్ణా జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు, సీపీఐ నూజివీడు నియోజకవర్గ పార్టీ కార్యదర్శి బత్తుల వెంకటేశ్వరరావు అకాల మృతి సీపీఐకి, వ్యవసాయ కార్మిక సంఘానికి తీరనిలోటని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కేవీవీ ప్రసాద్, జంగాల అజయ్‌కుమార్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చిలుకూరి వెంకటేశ్వరరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వెంకటేశ్వరరావు సీపీఐ నియోజకవర్గ కార్యదర్శిగా, వ్యవసాయ కార్మిక సంఘం ఉమ్మడి కృష్ణాజిల్లా నాయకుడిగా అగ్రనాయకులతో కలిసి భూ పోరాటాలు చురుగ్గా పాల్గొన్నారని గుర్తు చేశారు. ఎన్టీఆర్ జిల్లా కమిటీ తరుపున వెంకటేశ్వరరావు కుటుంబ సభ్యులకు చిలుకూరి సంతాపం, సానుభూతి తెలిపారు. వెంకటేశ్వరరావు సీపీఐ కార్యదర్శిగా వ్యవసాయ కార్మిక సంఘం ఉమ్మడి కృష్ణాజిల్లా నాయకుడిగా అగ్ర నాయకులతో కలిసి భూ పోరాటాలు చురుగ్గా పాల్గొన్నారని గుర్తు చేశారు. నిత్యం పేద ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పని చేసే వారని, పార్టీలో నీతి నిజాయితీ నిబద్ధత కలిగిన నాయకు డని కొనియాడారు. అలాంటి మంచి మనిషి అకస్మిక మృతి దిగ్భ్రాంతికి గురి చేసిందన్నారు.

## రెడ్డిగూడెం తహసీల్దార్‌గా జే.సుశీల దేవి

విశాలాంధ్ర-రెడ్డిగూడెం : సార్వత్రిక ఎన్నికల్లో బదిలీలో భాగంగా ఇక్కడకు వచ్చిన ఝాన్సీ కుమారి బదిలీకావడంతో ఉన్నతాధికారులు సుశీలదేవిని రెడ్డిగూడెం తహశీల్దార్‌గా నియమించారు. దీంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆమె సోమవారం బాధ్యతలు చేపట్టారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

## పేదలకు భోజనం ప్యాకెట్లు

విశాలాంధ్ర-నందిగామ: సత్య దివ్యాంగుల సేవా సమితి అధినేత రామిరెడ్డి కోటి సూర్యం పుట్టినరోజు సందర్భంగా గవర్నమెంట్ హాస్పిటల్ లో బాలింతలకు 30 మందికి బ్రెడ్,కాయలు పంపిణీ చేశారు. మరియు ఆకలి అనే వాళ్లకి పదిమందికి అన్నం ప్యాకెట్లు పంపిణీ కార్యక్రమం జరిగింది తర్వాత నందిగామ పోలీస్ స్టేషన్ పక్కన కొత్త కోర్టు ఆవరణలో మొక్కలు నాటడం జరిగింది తన పుట్టినరోజు నాడు ఇన్ని కార్యక్రమాలు చేసి నందుకు చాలా ఆనందంగా ఉందని కోటి సూర్యం తెలిపారు. ఇలా రాబోయే రోజుల్లో మరిన్ని కార్యక్రమం చేయాలని కోరుకుంటున్నాను అని అన్నారు.ఇలా ప్రతి ఒక్కరూ పుట్టినరోజు నాడు మొక్కలు నాటి పర్యావరణ కాపాడుతూ కొన్ని కార్యక్రమాలు చేయాలని కోరుకుంటు న్నట్టు సత్య దివ్యాంగుల సేవా అధినేత కోటి సూర్యం తెలిపారు.

## న్యాయవాది హత్యకు కారకులను అరెస్టు చేయాలి

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : హిందూపూర్‌లో న్యాయవాది,కాంగ్రెస్ పార్టీ నాయకులు దళితుడు అయిన సంపత్ కుమార్‌ను హత్య జరిగి 3 మాసాలు అయిన ఇంతవరకు దోషులను అరెస్ట్ చేయలేదని దీని వెనుక పోలీసులతో పాటు రియల్ ఎస్టేట్ వ్యాపారస్తుడు ఉన్నారని తక్షణం చర్యలు తీసుకొవాలని లేకుంటే కోర్టు ద్వారా సిబిఐ విచారణ కోరుతామని మాజీ పార్లమెంట్ సభ్యులు,కాంగ్రెస్ నాయకులు జి.వి.హర్ష కుమార్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సోమవారం గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సంచలనం సృష్టించిన కోడికత్తి శీను అంశంలో ఎవరికి సాధ్యం కాని సమయంలో అబ్దుస్ సలీంతో కలసి సంపత్ కుమార్ చాకచక్యంగా కోర్టులో వాదనలు ద్వారా శ్రీను ను బెయిల్ పై బయటకు తీసుకు వచ్చారన్నారు. ఈ సమావేశంలో మరో న్యాయవాది గగన,మడకశిర వాసులు కె. సోము కుమార్,ఎం. సోమన్న పాల్గొన్నారు.

### వీరులపాడులో మెడికల్ కాంప్

విశాలాంధ్ర-వీరులపాడు : నిమ్రా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ అండ్ సైన్స్, ఇబ్రహీంపట్నం సి ఈ డా. కాకర్ల విశ్వచరణ్ నేతృత్వంలో మెడికల్ కాంప్ ని వీరులపాడు లో సోమవారం నిర్వహించారు. ఈ కాంప్ నందు గ్రామస్థులకు జనరల్ మెడిసిన్, జనరల్ సర్జన్,ఆర్థోగైనిక్ విభాగాలలో ఇసిజి, ఈకో, మధుమేహం, బిపి తదితర పరీక్షలను అవసరమైన వారికి ఉచితంగా పరీక్షించారు. సీపీఐ సీనియర్ నాయకులు, వీరులపాడు మాజీ సర్పంచ్ పట్టికొండ చంద్రమోహన్ అందించిన సహాయ సహకారాలు మరవలేనివని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మందూరి ప్రకాశరావు, వాసిరెడ్డి రాధాకృష్ణ, తెదేపా నాయకుడు నల్లమల ఉమా మహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## వత్సవాయి తహశీల్దార్‌గా నరసింహారావు

విశాలాంధ్ర-వత్సవాయి : సాధారణ బదిలీల్లో భాగంగా వత్సవాయి మండల తాసిల్దార్ గా బదిలీపై వచ్చిన ఎస్ నరసింహారావుకు రెవెన్యూ సిబ్బంది పుష్పగుచ్చంతో ఆహ్వానం పలికారు ఈ సందర్భంగా ఎమ్మార్వో నరసింహారావు మాట్లాడుతూ తన వంతు బాధ్యతను సమగ్రంగా నిర్వహిస్తానని అన్నారు.

## లాంచీ, బల్లకట్టు నిర్వాహణకు బహిరంగ వేలం

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : కృష్ణాజిల్లా ప్రజా పరిషత్ పరిదిలోని ఇబ్రహీంపట్నం నుంచి రాయనపాడు వరకు కృష్ణాదిపై లాంచీ, బల్లకట్టు తిప్పుకొనేందుకు వేర్వేరుగా టెండర్లు, బహిరంగ వేలం వేయనున్నట్లు జెడ్పీ సీఈవో సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఇబ్రహీంపట్నం నుంచి గుంటూరు జిల్లా రాయనపూడి పెర్రీ వరకు లాంచీని ఒక ఏడాది పాటు నిర్వహించుకుని పైకం వసూలు చేసుకునేందుకు రూ.22,55,000గా నిర్ణయించి నట్లు తెలిపారు. ఈనెల 13న మచిలీపట్నం జెడ్పీ కార్యాలయంలో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1గంటలోపు సీల్డ్ టెండర్ వేయటం, 3గంటలకు మరియు జెడ్పీ నిర్దేశించిన షరతులకు లోబడి వేలం నిర్వహిస్తారని సీల్ టెండర్, బహిరంగ వేలంలో పాల్గొనేవారి రూ.5,64,000 డిమాండ్ డ్రాఫ్టును జిల్లా ప్రజాపరిషత్, కృష్ణా, మచిలీపట్నం పేరును తీసి వేలంలో పాల్గొనాలని, రామన్నపేట పెర్రీ నుంచి పుట్లగూడెం పెర్రివరకు కృష్ణానదిపై బల్లకట్టు తిప్పుకునేందుకు ఈనెల 15 నుంచి వచ్చే ఏడాది మార్చి 31వ తేదీ(7 నెలల 15 రోజుల)కు రూ.9,37,500 అప్‌సెట్ ధరకు సుంకం వసూలుకు ఈనెల 13వ తేదీన మచిలీపట్నం జెడ్పీ కార్యాలయంలో సీల్డ్‌టెండర్, బహిరంగవేలం ఉంటుందని తెలిపారు. వేలంలో పాలొనేవారు రూ.2,34,000 డీడీనీ ముఖ్య కార్యనిర్వాహణాధికారి జిల్లా పరిషత్ మచిలీపట్నం పేరుతో తీసి వేలంలో పాల్గొనాలని తెలిపారు.


**CHANGE OF NAME**

I, Tavva Laxminarasimharao (Old name) S/o. Tavva Nagendra Satyanarayana Rao residing in door no. 23-15-85, 1st Floor, G.S.Raju Road, Opp. Water Tank, Satyanarayanapuram, Vijayawada-520011, NTR District, A.P. I have changed my name to **Tavva Lakshmi Narasimharao** (New name). Hence forth I will be known as **TAVVA LAKSHMI NARASIMHARAO**


## శ్రవణానందం, నయనానందం

విశాలాంధ్ర-విజయవాడ కల్చరల్ : తెలుగు కళావాహిని, జి ఆర్ కె పోలవరపు సాంస్కృతిక సమితి, శ్రీ కళాభారతి, సంగీత సామ్రాట్ కళాసంస్థ-కెవి బ్రహ్మానందం కళావేదిక సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం కౌతా పూర్ణానందం కళావేదికపై జరిగిన చిత్రగీతాలాపన, నృత్య ప్రదర్శనలు శ్రవణానందకరంగా, నయనానందకరంగా సాగాయి. గాయనీ గాయకులుగా స్వాతి, షబన, కామేశ్వరి, నాగమణి, రజని, డేవిడ్ రాజు, ప్రిన్స్, కుమార్ గుప్తా, మోహనకృష్ణ, అయ్యప్పన్, మధుసూదన్ తదితరులు పలు చిత్రాలలోని పాటలను రసరమ్యంగా పాడి వినిపించారు. ప్రారంభంలో అదే వేదికపై పద్మ కళాక్షేత్రం (తిరుపతి) వ్యవస్థాపకురాలు శ్రీదేవి శిష్య బృందం తేజ, సువర్ణ లక్ష్మీ, చందన, నందిని, రిచిత, మంజరిలు ప్రదర్శించిన భరతనాట్యాంశాలు నయన మనోహరంగా సాగాయి.

### భరతనాట్యాచారిణి శ్రీదేవికి సన్మానం..

అదే వేదికపై పద్మ కళాక్షేత్రం వ్యవస్థాపకురాలు శ్రీదేవికి సన్మానం జరిగింది. చింతకాయల చిట్టిబాబు పర్యవేక్షించగా ముఖ్య అతిథులుగా గాత్ర సంగీత విద్వాంసులు, విశ్రాంత గాత్ర సంగీత అధ్యాపకుడు కెవి బ్రహ్మానందం, ఛాయాచిత్రరత్న కట్టా సాయి జ్యోతి తదితరులు పాల్గొని మన కళల సంప్రదాయాన్ని భవిష్యత్తరానికి అందిస్తున్న శ్రీదేవిని సన్మానించి గౌరవించుకోవటం ఎంతో సముచితమన్నారు.

## పారిశుధ్య కార్మికుడి మృతి

విశాలాంధ్ర-జగ్గయ్యపేట : పట్టణంలో క్రిస్టియన్ పేటకు చెందిన మున్సిపల్ పారిశుధ్య కార్మికుడు, సీపీఐ నాయకులు, ఏఐటీయూసీ జగ్గయ్యపేట నియోజకవర్గ కార్యదర్శి పోతుపాక వెంకటేశ్వర్లు కుమారుడు సోమేశ్వరరావు ఆకస్మికంగా మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), మాజీ ఎమ్మెల్యే సామినేని ఉదయభాను, మునిసిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, సీపీఐ జగ్గయ్యపేట నియోజకవర్గ కార్యదర్శి అంబోజి శివాజి, పట్టణ కార్యదర్శి మహమ్మద్ అసదుల్లా, సీపీఐ నాయకులు భోగ్యం నాగులు, మునిసిపల్ కార్మికులు, సిబ్బంది తదితరులు సోమేశ్వర్రావు మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి ప్రకటించారు. చనిపోయిన సోమేశ్వరరావు ఏఐటీయూసీ జిల్లా నాయకుడు వెంకటేశ్వర్లుకు ఒక్కగా నొక్క కుమారుడు అవటంతో వారి కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించారు.


కొసమట్టం ఫైనాన్స్ లిమిటెడ్,
కొసమట్టం సిటీ సెంటర్, ఫ్లోర్ నెం. 4 అండ్ 5,
టి.వి. రోడ్డు, కొట్టయమ్, కేరళ-686001

బంగారు ఆభరణముల వేలం ప్రకటన

కొసమట్టం ఫైనాన్స్ లిమిటెడ్.,

ఇందుమూలముగా మీకు తెలియజేయడమేమనగా ఇక్కడ కొసమట్టం ఫైనాన్స్‌లో బంగారం మీద ఋణం, వడ్డీ కట్టక గడువు సమయం మించిపోయిన బంగారము క్రింద తెలుపబడిన జి.యల్.నెంబర్ల ప్రకారం బహిరంగంగా వేలం వేయుచున్నాము. ఈ వివరములు ముందే మేము మీకు రిజిష్టరు లెటర్స్ ద్వారా తెలిపియున్నాము. ఇదే వివరాలు ఏదైనా బ్రాంచిలో వేలము వేయుచున్నామో అదే బ్రాంచిలో జి.యల్.నెంబర్ల ప్రకారం నోటీసు బోర్డులో పెట్టడం జరిగింది.

బంగారం వేలం వేయు స్థలం : వేలం వేయు బంగారం వివరములు :

**కృష్ణా పరిధి :** కొసమట్టం ఫైనాన్స్ లిమిటెడ్, మాచవరం బ్రాంచి, డోర్ నెం. 32-26-12/బి/2, కార్మికనగర్, పోస్టాఫీస్ ఎదురుగా, మాచవరం, విజయవాడ-520 004. **ఫోన్ : 0866-2435459, తేది: 17-08-2024 ఉదయం 9:30 గంటలకు**

**అజిత్‌సింగ్‌నగర్:** 9847 9899 9924 9941 9973 10004 10016 10035 10058 10066 10075 10079 10110 10136 10141 10170 10176 10204 10218 10233 10241 10246 10247 10727 10795 10850 10857 10883 10892 10898 10916 10932 10935 10951 10957. **గన్నవరం:** 1424 1445 1462 1481 1688 1723 1819 1820 1821 1823. **గుడివాడ:** 4905 4917 4938 4967 5001 5009 5010 5011 5032 5295 5354 5357. **హనుమాన్ జంక్షన్ :** 60 125 151 171 173. **మాచవరం:** 8590 8728 12707 12708 12718 12722 12728 12729 12733 12734 12745 12780 12787 12788 12803 12815 12831 12835 12939 12940 12948 12978 13337 13357 13406 13417 13492 13543 13560 13593 13599 13614 14018. **మచిలీపట్నం:** 9523 13766 14622 14768 14778 14927 14960 14961 14964 14966 14967 14970 14971 14975 14976 14998 15078 15130 15185 15187 15192 15394 15444 15464 15485 15490 15494 15496 15501 15504 15505 15519 15526 15527 15533 15535 15542 15549 15555 15564 15567 15577 15581 15614 15629 15630 15659 15668 15673 15681 15713 15715 15776 15780 15781 15782 15806 15813 15833 15843 15855 15871 15893 15894 15906 15911 16364 16393 16421 16492 16518 16553 16596 16620 16679 16681 16715 16829 16831 16844 17635. **నూజివీడు:** 14921 14924 14934 14940 14943 14959 14963 14974 14994 14998 14999 15004 15014 15030 15050 15051 15052 15054 15063 15079 15093 15105 15137 15139 15151 15152 15166 15169 15176 15179 15185 15191 15192 15198 15207 15208 15212 15225 15247 15256 15259 15261 15288 15304 15311 15829 15848 15878 15884 15895 15903 15908 15940 15941 15946 15948 15954 15955 15958 15962 15979. 15998 16011. **తిరువూరు:** 4052 4871 4899 4905 4906 4964 4965 4967 4970 4978 4981 4985 5002 5007 5008 5009 5014 5015 5019 5022 5033 5080 5083 5084 5087 5098 5099 5126 5135 5136 5147 5149 5165 5174 5192 5197 5203 5208 5220 5221 5496 5507 5525 5570 5573 5581 5589 5590 5599 5604 5615 5619 5639 5644 5673 5675 5692 5694 5712 5713 5720 5734 5738 5742 5752 6062 6092 6103 6171 6173 6175 6196. **ఉయ్యూరు:** 19727 24392 24406 24421 24425 24452 24454 24455 24464 24472 24475 24478 24479 24481 24489 24490 24491 24494 24502 24506 24512 24515 24576 24632 24642 24748 24840 24879 24898 24915 24926 24929 24962 25052 25067 25764 25925 25965 25970 26014 26081 26082 26117 26152 26264 26265 26278 26279 26290 26354 26355 26388 26393 26394 26395 26410 26439 26454 26457 26475 26496 27419 27480.

నోట్: 1) వేలంలో పాల్గొనదలచినవారు రూ. 1,00,000/- కొసమట్టం ఫైనాన్స్ లిమిటెడ్ పేరుపైన ఆర్‌టిజిఎస్ లేదా డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా ఉ. 11. గం. లోపు డబ్బు డిపాజిట్ చేయాలి. వేలం తరువాత ఎవరు డిపాజిట్ చేస్తారో వారికి డబ్బు వెనక్కి ఇవ్వబడును. (2) వేలానికి వచ్చినవారు గుర్తింపు కార్డు, లే రెసిడెన్స్ ప్రూఫ్ కచ్చితంగా తీసుకుని రావాలి. లిస్ట్‌లో వున్న మొత్తం బంగారం చెప్పినరోజు వేలం వెయ్యకపోతే మరుసటి రోజు ఆఫీసు పనిచేయు వేళల్లో బంగారు వేలం వేయడానికి, వేలం సమయాన్ని ఎటువంటి నోటీసు ఇవ్వకుండా మార్చడానికి మా కంపెనీకి పూర్తి అధికారం ఉంది. వేలంలో బంగారం తీసుకున్న వారు 5 శాతం అదేరోజు కట్టాలి. ఒక వారం రోజులలో మిగతా నగదు కట్టి బంగారం తీసుకుని వెళ్ళాలి. తేది, స్థలం మార్చుటకు కంపెని వారికి సర్వహక్కులు కలవు. పూర్తి వివరాల కోసం **16-08-2024**వ తేదీ లోపు సంప్రదించగలరు. ఫోన్ : **0866-2435456.**

తేది: 06-08-2024 విజయవాడ. ఆథరైజ్డ్ ఆఫీసర్, కొసమట్టం ఫైనాన్స్ లిమిటెడ్.

# యువకులు దేశ అభివృద్ధికి ఉపయోగపడాలి

**విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) :** యువకులలో నైతికత పెంచి వారి శక్తి సామర్థ్యాలు దేశ అభివృద్ధికి ఉపయోగపడేలా వారిని తీర్చిదిద్దడానికి కృషి చేసే యువ సంస్థ ఐడియల్ యూత్ మూమెంట్ దీని ద్వారా యువత, పౌరులలో భారత రాజ్యాంగ విలువలను ప్రోత్సహించడానికి రాష్ట్రవ్యాప్త 10 రోజుల ప్రచారాన్ని ప్రారంభిస్తోందని ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని రాష్ట్ర అధ్యక్షులు కలీముల్లా ఖాన్ పిలుపు నిచ్చారు. సోమవారం గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో ప్రచార పోస్టర్ విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఐవైఎమ్ రాష్ట్రవ్యాప్తంగా స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని రాజ్యాంగం ప్రవేశిక ప్రారంభపు పదాలను ఉద్యమ శీర్షికగా తీసుకుని 10 రోజుల ప్రచారానికి నాంది పలికిందన్నారు.భారతదేశ పౌరుల మధ్య సోదరభావం, నిజాయితీ పెంపొందించడం, యువతరంలో నైతిక విలువలను తీర్చిదిద్దడం, దేశ ప్రగతికి సహకరించేలా యువతను ప్రోత్సహించడం ఈ ఉద్యమం లక్ష్యమన్నారు.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇమ్రాన్ హుస్సేన్ మాట్లాడుతూ ఉద్యమం సందర్భంగా థీమ్ పై రీల్స్ పోటీ రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్నామని మొదటి పది విజేతలకు రూ.5,000 నగదు బహుమతి ప్రకటిస్తామన్నారు. ఎంపిక చేసిన ప్రాంతాల్లో యువ సమావేశాలు నిర్వహిస్తామన్నారు. ఆగస్టు 15న సంస్థ ఆధ్వర్యంలో అన్ని ప్రధాన నగరాల్లో సామాజిక సేవలు, జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు జరుగుతాయన్నారు.స్వాతంత్ర సమరయోధుల చిత్రపటాల ప్రదర్శనలు, సమభావజాలం గల యువజన సంస్థలతో పరస్పర చర్చలు నిర్వహిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు అల్తాఫ్, కార్యదర్శి మతీన్, సభ్యులు బాషా, ఏజాజ్ తదితరులు పాల్గొన్నారు.

## టుగెదర్ ఫర్ టుమారో, ఎనేబ్లింగ్ పీపుల్ లో సామ్‌సంగ్ సాల్వ్ ఫర్ టుమారో విజేత

**విశాలాంధ్ర-విజయవాడ (వన్ టౌన్ ):** ఒలింపిక్, పారాలింపిక్ గేమ్స్ అభిమానులతో సహా, ప్రజల కోసం ఒక కొత్త డిజిటల్ కమ్యూనిటీని ప్రారంభించడానికి, ప్రోత్సహించడానికి ప్రపంచవ్యాప్త ఒలింపిక్, పారాలింపిక్ స్మార్ట్‌ఫోన్ భాగస్వామి అయిన సామ్‌సంగ్ ఎలక్ట్రానిక్స్, పారిస్‌లో అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీతో కలసి టుగెదర్ ఫర్ టుమారో, ఎనేబ్లింగ్ పీపుల్ అనే కార్యక్రమాన్ని నిర్వహించింది. సామ్‌సంగ్ సాల్వ్ ఫర్ టుమారో అనేది యువతకు వినూత్నమైన పరిష్కారాల ద్వారా సానుకూల మార్పును ప్రభావితం చేయడానికి అద్భుతమైన అవకాశాన్ని అందిస్తుందని 'టుగెదర్ ఫర్ టుమారో, ఎనేబ్లింగ్ పీపుల్' ప్రచారానికి భారతదేశానికి గ్లోబల్ అంబాసిడర్‌గా ప్రాతినిధ్యం వహించిన టీమ్ స్పుత్నిక్ బ్రెయిన్ కు చెందిన శంకర్ శ్రీనివాసన్ అన్నారు.

## గోదావరి ఎలక్ట్రిక్ మోటార్స్ నుంచి కొత్త ఎబ్లూ ఫియో ఎక్స్ ఈవీ టూవీలర్

**విశాలాంధ్ర-విజయవాడ (వన్ టౌన్) :** ఎబ్లూ శ్రేణి ఎలక్ట్రిక్ 2, 3 వీలర్‌ల తయారీ సంస్థ అయిన గోదావరి ఎలక్ట్రిక్ మోటార్స్ భారతదేశపు మొట్టమొదటి ఫ్యామిలీ ఇ-స్కూటర్ ఎబ్లూ ఫియో ఎక్స్ కొత్త వేరియంట్‌ను మార్కెట్లోకి ప్రవేశపెడుతున్నట్లు ప్రకటించింది. భారతదేశంలోని ఈవీ ద్విచక్ర వాహన విభాగంలో కంపెనీకి ఇది రెండో ఉత్పాదన. ఎబ్లూ ఫియో ఎక్స్ భారత్ గ్లోబల్ మొబిలిటీ ఎక్స్‌పో 2024లో ఆవిష్కరించబడింది. ఎబ్లూ ఫియో ఎక్స్ ఇప్పుడు 28 లీటర్ల స్టోరేజ్ స్పేస్‌తో అందించబడుతుంది. ఇ-స్కూటర్ 2.36 కె.డబ్ల్యూ బ్యాటరీని కలిగి ఉంటుంది. 110 కి.మీ. పరిధిని అందిస్తుంది. ఎబ్లూ ఫియో ఎక్స్ ఎక్స్-షోరూమ్ ధర రూ. 99,999 అని గోదావరి ఎలక్ట్రిక్ మోటార్స్ సీఈఓ హైదర్ ఖాన్ తెలిపారు.

## అమెజాన్ అలెక్సా సర్వే

**విశాలాంధ్ర-విజయవాడ లబ్బీపేట:** జూన్ 2024లో ఆరు నగరాల్లోని 750ం తల్లిదండ్రుల మధ్య అమెజాన్ అలెక్సాచే నియమించబడిన మరియు కాంతర్ నిర్వహించిన ఇటీవలి అధ్యయనంలో ఇది స్పష్టంగా కనిపించింద సంస్థ ప్రతినిధులు ఒక ప్రక్కన ద్వారా తెలిపారు. సర్వేలో పాల్గొన్న తల్లిదండ్రులలో దాదాపు 54 శాతం మంది పిల్లల ప్రశ్నలకు తక్షణ సమాధానాలు లేవని తరచుగా భావిస్తున్నట్లు సర్వే వెల్లడించిందన్నారు. 52 శాతం మంది ప్రతివాదులు తక్షణమే శోధించి, వారికి సమాధానం తెలియకపోతే ఖచ్చితంగా సమాధానం ఇస్తారని ఇది సూచిస్తుందన్నారు. గమనించదగ్గ ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, సర్వేలో పాల్గొన్న 44 శాతం తల్లిదండ్రులు అక్కడికక్కడే సమాధానాలను రూపొందించినట్లు అంగీకరించారన్నారు. సర్వేలో పాల్గొన్న 3 శాతం మంది తల్లిదండ్రులు మాత్రమే ప్రశ్నను విస్మరిస్తారు లేదా పిల్లవాడిని ప్రశ్నలు అడగకుండా ఆపడానికి టాపిక్ మార్చారన్నారు. 80 శాతం కంటే ఎక్కువ మంది తల్లిదండ్రులు తమ పిల్లల ప్రశ్నలకు సమాధానమివ్వడంలో సహాయపడే సమాచారాన్ని కనుగొనడానికి తరచుగా సాంకేతికతను ఉపయోగిస్తున్నారని సర్వే పేర్కొందన్నారు. పిల్లలు ఆసక్తిగా భావించినప్పుడు, తల్లిదండ్రులు సైన్స్ నుండి చరిత్ర మరియు అంతకు మించి అనేక రకాల అంశాలలో ఏవైనా ప్రశ్నలు అడగడం ద్వారా అలెక్సా సహాయం తీసుకోవచ్చు

## విద్యార్థులకు స్టేషనరీ పంపిణీ

**విశాలాంధ్ర-విజయవాడ (వన్ టౌన్) :** విజయవాడ రూరల్ మండలం జక్కంపూడి కాలనీలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు డాక్టర్ బ్రహ్మాదేశం సోషల్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో సోమవారం విద్యార్థులకు స్టేషనరీ పంపిణీ చేశారు. 9వ తరగతి చదువుకుంటున్న విద్యార్థిని విద్యార్థులకు జామెంట్రీ బాక్స్ ఎగ్జామినేషన్ ప్యాడ్స్ దాదాపు 156 మందికి అందించారు. ఈ కార్యక్రమం సందర్భంగా హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయురాలు కే పద్మ మాట్లాడుతూ సొసైటీ వాళ్ళు సేవలు, వారిచ్చిన విద్యా సామగ్రిని జాగ్రత్తగా ఉపయోగించుకోవాలని అన్నారు.సోషల్ సర్వీస్ సొసైటీ అధ్యక్షుడు బ్రహ్మాదేశం వసంత కుమార్ మాట్లాడుతూ జామెంట్రీ బాక్స్ తొమ్మిదవ తరగతి విద్యార్థులకు ఇవ్వటంలో ముఖ్య ఉద్దేశం 10వ తరగతి కూడా ఉపయోగించుకునే అవకాశం ఉంటుందని చదివే గొప్ప ఆస్తి అని పెద్దపెద్ద స్థాయిలో ఉన్నా కూడా సమాజానికి ఉపయోగపడాలని సేవకుని అలవర్చుకోవాలని విద్యార్థులను ఉద్దేశించి చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కొండగుంట రాము సొసైటీ కోశాధికారి గుర్రం ఏడుకొండలు లైన్స్ క్లబ్ కోశాధికారి బోడి ఆంజనేయు రాజు, వీరంకి గోకర్ణేశ్వరరావు సొసైటీ ఉపాధ్యక్షులు పాల్గొని పంపిణీకి సహకరించారు. పంపిణీ కార్యక్రమంలో తొమ్మిదో తరగతి ఉపాధ్యాయులు రమేష్, ఎం చంద్రకళ పాల్గొన్నారు.

## తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరం

**విశాలాంధ్ర-విజయవాడ (వన్ టౌన్) :** తల్లిపాలు బిడ్డకు ఐసిడిఎస్ సూపర్ వైజర్ విజయ అన్నారు. రామకోటి మైదానం ప్రాంతంలోని అంగన్వాడీ 1,2 కేంద్రాల్లో తల్లిపాలు వారోత్సవాలు జరిగాయి. ఈ సందర్భంగా విజయ మాట్లాడుతూ పుట్టిన బిడ్డకు 6 నెలల పాటు పిల్లలకు తల్లిపాలు సంపూర్ణ ఆరోగ్యం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు డి .విజయ కళావతి,బి.సత్యవతి,పలువురు బాలింతలు,గర్భిణీ స్త్రీలు పాల్గొన్నారు.

## 7వ సెంట్రల్ పే కమిషన్ అమలు చేయాలి

### -బీఎస్ఎన్ఎల్ పెన్షనర్స్ అసోసియేషన్ డిమాండ్

**విశాలాంధ్ర-విజయవాడ:** బీఎస్ఎన్ఎల్ పింఛను దారులకు కేంద్ర ప్రభుత్వం 2016లో చేసిన సెంట్రల్ పే కమిషన్ సిఫార్సులు అమలు చేయాలని బీఎస్ఎన్ఎల్ పెన్షనర్స్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. అసోసియేషన్ 16వ సర్వ సభ్య సమావేశం సోమవారం స్థానిక రఘురామ వేదిక (మోహన్ దాస్) నందు నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య వక్తగా పాల్గొన్న ఏపీ సర్కిల్ కార్యదర్శి డి వెంకటేశ్వరరావు ప్రసంగిస్తూ సంస్థలో నష్టాల పేరుతో సిబ్బందికి గత పదేళ్లుగా పే రివిజన్ చేయలేదని అన్నారు. ప్రతి ఒక్కరూ తమ లైవ్ సర్టిఫికెట్లు (బ్రతికి ఉన్నట్లు ధృవీకరణ) సంబంధిత కార్యాలయాల్లో అందజేయాలని కోరారు. ఉద్యోగాల్లో చేరిన నాటికి, ఇప్పుడు పదవీవిరమణ పొందిన వృద్ధాప్య దశలో ఆధార్ కార్డుల్లో జనన ధృవీకరణ వేర్వేరుగా ఉండడం జరుగుతుందని దీనిని ప్రభుత్వ శాఖల్లో ఆన్ లైన్‌ల్లో తిరస్కరిస్తూ ఉన్నారని తెలిపారు. ముందుగానే సరిగ్గా అసలైన ధృవీకరణ చేయాలన్నారు. సంఘం సీనియర్ నాయకులు ఎమ్ఆర్ఎస్ ప్రకాశరావు మాట్లాడుతూ పెన్షనర్ల సమస్యలు ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకురావడానికి సంఘం ఎంతో కృషి చేస్తుందని వివరించారు. ఈ సమావేశానికి జిల్లా నలుమూలల నుండి పెద్ద సంఖ్యలో పింఛన్‌దారులు హాజరయ్యారు. దాదాపుగా ఎనభై ఏళ్ళు పైబడి వృద్ధాప్యంలో చాలాకాలం తర్వాత కలవడంతో ఒకరినొకరు ఆత్మీయ అనుభూతిని పొందారు. ఎనభై ఏళ్ళు పైబడిన 75 మందిని సత్కరించారు. కే పూర్ణచంద్రరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో అసోసియేషన్ కార్యదర్శి చొరగుడి భాస్కరరావు, కోశాధికారి జి.శివ నాగేశ్వరరావు, ముఖ్య సలహాదారు డి. దుర్గా రావు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీఎంపీఏ యునియన్ సర్వసభ్య సమావేశం

**విశాలాంధ్ర-తిరువూరు:ఆంధ్రప్రదేశ్** మీడియా ప్రొఫెషనల్స్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం సోమవారం మైలవరంలో నిర్వహించగా ఎన్టీఆర్ జిల్లా ఏపీఎంపీఏ ఉపాధ్యక్షులుగా పదవిని తిరువూరు కు చెందిన మరకాల గోపి కి రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ యాదవ్ ఆధ్వర్యంలో నియమించడం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ యాదవ్ మాట్లాడుతూ విలేకరులకు ఇళ్ల స్థలాలు ఆరోగ్య భీమా విలేకరుల పిల్లలకి కేజీ నుండి పీజీ వరకు విద్యలో రాయితీ కల్పించాలని అన్నారు. తిరువూరు నియోజకవర్గ నుండి జిల్లా ఉపాధ్యక్షులుగా నియమితులైన మరకాల గోపి కి అభినందించారు.జర్నలిస్టులు బండి వేణు,రాంబాబు,లక్ష్మణ్,నాగుల్ మీరా, అభినందనలు తెలపడం జరిగింది.

## బెస్ట్ హెల్త్‌కేర్ బ్రాండ్‌గా అమృతాంజన్

**విశాలాంధ్ర-విజయవాడ లబ్బీపేట:** అమృతాంజన్ హెల్త్‌కేర్‌కి ఈటినౌ బెస్ట్ హెల్త్‌కేర్ బ్రాండ్స్ 7వ విడత కార్యక్రమంలో ప్రతిష్టాత్మకమైన ఉత్తమ హెల్త్‌కేర్ బ్రాండ్ అవార్డు లభించిందనీ సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. దేశవ్యాప్తంగా 1,000 పైచిలుకు ఇతర హెల్త్‌కేర్ బ్రాండ్లను కఠినతరమైన ప్రమాణాలతో మదింపు చేసి, ఎంపిక చేసిన ప్రక్రియలో సంస్థకు ఈ పురస్కారం దక్కిందన్నారు. ఈ సందర్భంగా అమృతాంజన్ హెల్త్‌కేర్ లిమిటెడ్ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ ఎస్. శంభు ప్రసాద్ మాట్లాడుతూ ఈటీ బెస్ట్ హెల్త్‌కేర్ బ్రాండ్స్ పురస్కారాన్ని దక్కించుకోవడం మాకు గర్వకారణం. వినియోగదారుల జీవితాలను మెరుగుపర్చే ఉత్తమ హెల్త్‌కేర్ సొల్యూషన్స్‌ను అందించడంలో అత్యుత్తమంగా నిల్చేందుకు మేము చేసే నిరంతర కృషి, మా నిబద్ధతకు ఈ పురస్కారమే నిదర్శనమన్నారు. అంకితభావంతో పని చేసే మా టీమ్‌కు, మా వెన్నంటే ఉండే కస్టమర్లకు, మా విజయంలో కీలక పాత్ర పోషిస్తూ మద్దతుగా నిలుస్తున్న భాగస్వాములకు మా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. వినియోగదారులతో బంధాన్ని మరింత పెంపొందింపచేసుకుంటూ వ్యక్తిగతీకరించిన హెల్త్‌కేర్ సొల్యూషన్స్ అందించడంపై మరింతగా దృష్టి పెడుతున్నామని" అని అమృతాంజన్ హెల్త్‌కేర్ చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ మణి భగవతీశ్వరన్ తెలిపారు..

## పర్యావరణహిత నిర్మాణాలపై అవగాహన శిబిరాన్ని నిర్వహించిన ఐఐఎఫ్ఎల్ హోమ్ ఫైనాన్స్

**విశాలాంధ్ర-విజయవాడ లబ్బీపేట:** గృహనిర్మాణ రంగంలో అగ్రగామి ఐఐఎఫ్ఎల్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ ఇటీవల ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణా జిల్లా వణుకూరులో ప్రాంతీయ అవగాహన వర్క్ షాప్‌ను నిర్వహించిందనీ సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఇంటర్నేషనల్ ఫైనాన్స్ కార్పొరేషన్ సహకారంతో జరిగిన ఈ వర్క్‌షాప్ ప్రభుత్వ హౌసింగ్ పథకాల లబ్ధిదారులలో పర్యావరణ అనుకూల (గ్రీన్ హౌసింగ్) పద్ధతులను ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకుందన్నారు.పర్యావరణ అనుకూలమైన భవన నిర్మాణ పద్ధతుల ప్రాముఖ్యతను చాటిచెబుతూ బెనిఫిషియరీ లెడ్ కన్‌స్ట్రక్షన్ వర్గాల వారి కోసం ప్రత్యేకంగా ఈ కార్యక్రమం నిర్వహించబడిందన్నారు. ఈ వర్క్‌షాప్‌నకు అధిక సంఖ్యలో ప్రజలు హాజరయ్యారు. 900 మంది లబ్ధిదారులు గ్రీన్ హౌసింగ్ పద్ధతులను అవలంబించడం పట్ల ఉత్సాహంగా ఉన్నారు. ఐఐఎఫ్ఎల్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ ఏపీ, తెలంగాణ జోనల్ సేల్స్ హెడ్ శ్రీ శ్రీనివాస రేకపల్లి ఈ సందర్భంగా మాట్లాడుతూ, "ఆంధ్రప్రదేశ్‌లో సరసమైన గృహనిర్మాణ ఉత్పత్తులకు నాయకత్వం వహించడం మాకు చాలా ఆనందంగా ఉందన్నారు. ఐఎఫ్ సితో మా భాగస్వామ్యం వణుకూరులో విజయవంతమైన వర్క్‌షాప్ అనేవి హరిత, మెరుగైన ఇళ్ల నిర్మాణానికి మాకు గల కట్టుబాటులో ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుందన్నారు. పీఎంఏవై కింద ఆంధ్రప్రదేశ్ లో 24,000 బీఎల్ సీ కుటుంబాలకు పంపిణీ చేసిన రూ. 607.12 కోట్లతో, మొదటిసారిగా ఇళ్లు కట్టుకుంటున్నవారు, తమ స్వంత ఇళ్లను నిర్మించుకునేలా చేయడానికి సంబంధించి వారికి అవగాహన, సాధికారత కల్పించేందుకు మేం అంకితభావంతో ఉన్నాం" అని అన్నారు

## విద్యార్థులకు ఈతలో బంగారు, వెండి పతకాలు

**విశాలాంధ్ర-విజయవాడ స్పోర్ట్స్:** స్థానిక కెబిసి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల లో 8 వ తరగతి చదువుతున్న బాలికలు షేక్ నస్రీన్ ,షేక్ నజ్రీన్ లు ఇటీవల కర్నూలులో జరిగిన రాష్ట్రస్థాయి సబ్ జూనియర్స్ ఈత పోటీలలో వివిధ అంశాలలో నాలుగు బంగారు,నాలుగు వెండి పతకాలు సాధించారు. ఈ సందర్భంగా వీరిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె ఎ ప్రేమ సాగర్ ,అభినందిస్తూ విద్యార్థులు ఉపాధ్యాయుల శిక్షణను అందిపుచ్చుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలన్నారు. విద్యార్థులకు ప్రాథమికంగా శిక్షణనిచ్చిన పియిటి యస్ రమేష్ ను అభినందించారు. బాలికలు ఈ నెల 5 నుండి 13 వరకు ఒరిస్సా రాష్ట్రం భువనేశ్వర్ లో జరుగు జాతీయ స్థాయి ఈత పోటీలలో పాల్గొంటారు. కార్యక్రమంలో ఇన్ ఛార్జి హెచ్ ఎం సీతారెడ్డి,పిడి దుర్గారావు, తరగతి ఉపాధ్యాయిని బి సునీత తదితర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పటమట కెబిసి బాలుర జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవ ర్యాలీ

**విశాలాంధ్ర-విజయవాడ స్పోర్ట్స్:** ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా జిల్లాస్థాయిలో పటమట కెబిసి బాలుర జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా జిల్లా విద్యా శాఖాధికారి యు వి సుబ్బారావు హాజరయ్యారు. ప్రధానోపాధ్యాయులు ఎ కె ప్రేమ సాగర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఉపాధ్యాయిని శారదశ్రీ పర్యావరణ ప్రతిజ్ఞ చేయించారు డి యి ఓ సుబ్బారావు మాట్లాడుతూ ఈ సంవత్సరం పర్యావరణ దినోత్సవాలను నిర్వహిస్తున్నామని, మొదటి రోజు ప్లాస్టిక్ వ్యతిరేక దినంగా జరుపాలని, ప్లాస్టిక్ వ్యర్థాల నష్టాలను వివరించారు. తదుపరి చేపట్టవలసిన కార్యక్రమాలను వివరించారు. ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ప్లాస్టిక్ ప్రత్యామ్నాయ వస్తువులను వినియోగించాలన్నారు. అనంతరం డియిఓ ఆవరణలో మొక్కలు నాటారు. ప్లాస్టిక్ అనర్థాల నినాదాలతో ఆవరణలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో స్కౌట్, ఎన్ సి సి అధికారులు దారం.ప్రసాద్ ,దుర్గారావు, స్కౌట్స్ అండ్ గైడ్స్ , ఎన్ సి సి కేడెట్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి కరాటే పోటీలో శ్రీ చైతన్య విద్యార్థికి బంగారు పతకం

**విశాలాంధ్ర-విజయవాడ:** ఈ నెల 4వ తేదిన విశాఖపట్నంలో జరిగిన జాతీయ స్థాయి కరాటే పోటీలో ఫైటింగ్ విభాగంలో శ్రీ చైతన్య కళాశాల చుట్టుగుంట బ్రాంచ్‌లో ఇంటర్మీడియేట్ ప్రథమసవత్సరం బీపీసీ చదువుతున్న సంతోష్‌సింగ్ రాజ్‌పురోహిత్ ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పతకాన్ని సాధించారని కళాశాల డీన్ జి.హరిబాబు తెలిపారు. ఈ మేరకు సోమవారం కాలేజీలో సంతోష్‌సింగ్ అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా హరిబాబు మాట్లాడుతూ కరాటే విద్యార్థులకు ఆత్మరక్షణకు దోహదం చేస్తుందన్నారు. సంతోష్‌సింగ్ మరో పోటీలో తృతీయ స్థానం సాధించినట్లు చెప్పారు. భవిష్యత్‌తో మరిన్ని పతకాలు ఆధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఎన్.గోకర్ణేశ్వరరావు, కోచ్ జేఎం.దాసు, అధ్యాపకులు అభినందించారు.

## 21న ఐక్యూ జెడ్9ఎస్ ప్రో 5జీ, జెడ్9ఎస్ 5జీ విడుదల

**విశాలాంధ్ర-విజయవాడ:** హై పెర్ఫార్మెన్స్ స్మార్ట్‌ఫోన్ బ్రాండ్ ఐక్యూ తన అత్యంత ప్రతిష్టాత్మకమైన ఐక్యూ జెడ్9స్ సిరీస్‌ను 2024 ఆగస్టు 21న విడుదల చేయనుంది. ఐక్యూ 'జెడ్' సిరీస్ ఎప్పుడూ కదిలే యువ మల్టీటాస్కర్‌ల కోసం రూపొందింది. రాబోయే ఐక్యూ జెడ్ 9ఎస్ సిరీస్ 'ఫుల్లీ లోడ్ ఫర్ ది మెగాటాస్కర్స్ ప్రధానంగా కళాశాల విద్యార్థులు, యువ నిపుణులు పని, అకడమిక్స్, సామాజిక జీవితం, పాఠ్యేతర కార్యకలాపాలను సమతుల్యం చేస్తున్నారు. ఐక్యూ జెడ్ 9ఎస్ ప్రో 5జి స్నాప్‌డ్రాగన్ 7 జెన్ 3 ప్రాసెసర్‌తో పనిచేస్తుంది. ఆకట్టుకునే 8 ఎల్ అన్టూ స్కోర్‌ను సాధిస్తుంది. ఇది సెగ్మెంట్ వేగవంతమైన కర్వ్ స్మార్ట్ ఫోన్ ఐక్యూ జెడ్9ఎస్ 5జీ మీడియాటెక్ డైమెన్సిటీ 7300 ద్వారా పనిచేస్తుంది. 7ఎల్‌జీ యాన్టుయు స్కోరును సాధిస్తుంది. ఐక్యూ జెడ్9ఎస్ ప్రో 5జీ, ఐక్యూ జెడ్9ఎస్ 5జీ రెండిరటిలోనూ ఆప్టికల్ ఇమేజ్ స్టెబిలైజేషన్ (ఓఐఎస్)తో కూడిన 50 మెగాపిక్సెల్ సోనీ ఐఎంఎక్స్882 సెన్సార్, ఓఐఎస్‌తో 4కే వీడియో రికార్డింగ్, సూపర్ నైట్ మోడ్ ఉన్నాయి. ఐక్యూ జెడ్9స్ ప్రో 5జీలో అదనంగా 8 మెగాపిక్సెల్ అల్ట్రా-వైడ్ లెన్స్ ఉంది. ఇది సృజనాత్మక అవకాశాలను విస్తృత దృష్టితో విస్తరించడానికి రూపొందింది. ఈ కెమెరా ఫీచర్లు అసాధారణమైన ఫోటో, వీడియో నాణ్యతను అందిస్తాయి.

## ఏపీ ఎంపీఏ జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా శ్రీనివాస్‌రెడ్డి

**విశాలాంధ్ర-రెడ్డిగూడెం :** ఆంధ్రప్రదేశ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా రెడ్డిగూడెం గ్రామానికి చెందిన గోగులమూడి శ్రీనివాసరెడ్డి వరుసగా మూడవ సారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.మైలవరంలో సోమవారం జరిగిన నూతన ఏపీ ఎంపీఏ నూతన కార్యవర్గ ఎన్నికలలో శ్రీనివాస్‌రెడ్డిని మూడవ సారి ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం పట్ల పలువురు జర్నలిస్టులు శ్రీనివాసరెడ్డిని అభినందించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానన్నారు. జిల్లా కార్యవర్గంలో తనకు అవకాశం కల్పించినందుకు రాష్ట్ర జిల్లా పాలకులకు శ్రీనివాసరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

## భరత్ పుట్టినరోజు వేడుకలు అభినందనీయం : యలపర్తి

**విశాలాంధ్ర - గుడివాడ :** రాష్ట్ర మంత్రి టి.జి భరత్ పుట్టినరోజు వేడుకలను అర్యవైశ్య సంఘంచే నిర్వహించడం అభినందనీయమాని మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు అన్నారు. సోమవారం స్థానిక నెహ్రుచౌక్ సెంటర్‌లో రాష్ట్ర టిడిపి వాణిజ్య విభాగం ప్రధాన కర్యదర్శి గోకవరపు సునీల్‌కుమార్ అధ్వర్యంలో రాష్ట్ర మంత్రి టి.జి భరత్ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు పాల్గొని పుట్టినరోజు కేక్‌ను కట్ చేసి పంపిణి చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ అర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకుడు గోకవరపు సునీల్ యూత్‌చే మంత్రి భరత్ పుట్టినరోజు సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడం, అసుపత్రి, రక్తదానం, పండ్లు పంపిణి చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు బూరగడ్డ శ్రీకాంత్, అర్యవైశ్య నాయకులు తిరివీధి సుబ్బారావు, సూరే గాంధీ, బేజవాడ బాగేశ్వరరావు, పరిశే వెంకటేశ్వరావు, తాడిపర్తి సురేష్, ఇదుపుల జగత్, దోసపాడు హరిప్రసాద్, సురేష్, పృధ్వీ, సాయిరాం, పవన్, రామదేణ్ వేణ్, తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధులకు భోజనం పంపిణీ

**విశాలాంధ్ర - గుడివాడ :** మానవసేవే మాధవసేవగా శ్రీకృష్ణ యాదవ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు పుట్టి హరికుమార్ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక శాంతి వృద్దుల అశ్రమం, కరుణా పీఠంలల్లోని వృద్ధుల అశ్రమలల్లో భోజనాలు అందజేశారు. ఈ సందర్భంగా తాలుకా పోలీసు స్టేషన్ ఎస్.ఐ లక్ష్మీనరసింహమూర్తి, రాష్ట్ర అధ్యక్షులు పుట్టి హరికుమార్ మాట్లాడుతూ కరేటి లవరాజు, రాధల కుమార్డు యశ్వంత్ పుట్టినరోజు సందర్భంగా శాంతి వృద్ధాశ్రమం, కరుణపీఠం వృద్ధాశ్రమంలో వృద్ధులకు భోజనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో నవభారత్ ఖాదీ స్టోర్స్ అధినేత సయ్యద్ గపార్, మాకుల సత్యం, జాజుల తాతరావు, కరేటి రామచంద్రారావు, పద్మవతి, ఆర్యవైశ్య ప్రముఖులు బొగ్గరపు తిరుపతయ్య, తలకొండ సత్యనారాయణ, కంతేటి హరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

## బిడ్డ పుట్టిన గంటలోపు తల్లిపాలు పట్టించాలి

**విశాలాంధ్ర-గుడివాడ :** పుట్టిన గంటలోపు బిడ్డకు ముర్రుపాలు పట్టించాలని అర్భన్ హైల్త సెంటర్ డా॥ సుష్మభారతీ అన్నారు. సోమవారం స్థానిక బేతవోలు, నిమ్మతోటలోని అంగన్‌వాడీ 2,3,4 కేంద్రలలో ప్రంపచ తల్లి పాల వారోత్సవాల సందర్భంగా డా॥ సుష్మభారతీ మాట్లాడుతూ బాలింతలకు, గర్భవతులకు అంతరాలను పురించి తల్లి పాలను ప్రోత్సహించాలన్నారు. 6నెలల వరకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలన్నారు. తరువాత ఆదనపు ఆహారంలో 2సం॥లు వరకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలి. ప్రతి తల్లి బిడ్డకు పాలను అందింస్తే బిడ్డ అరోగ్యంగా ఉంటారన్నారు. ఈ కర్యక్రమంలో అంగన్‌వాడీ టిచర్లు నిర్మల, వెంకటేశ్వరమ్మ, డి.వి రమణ, కె.జాన్సీరాణి, ఎసిడియస్ సిబ్బంది, అయాలు, తదితరులు పాల్గొన్నారు.

## తహాశీల్దార్‌ను కలిసిన టిడిపి నాయకులు

**విశాలాంధ్ర-పెడన:** పెడన మండల తహసిల్దారుగా బాధ్యతలు చేపట్టిన అబ్దుల్ రెహమాన్ మస్తాన్ ను తెలుగుదేశం పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో పెడన పట్టణ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి వాహెబ్ ఖాన్ , తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనార్టీ ప్రధాన కార్యదర్శి ఎం. డి హమీదుల్లా , 15వ వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు యస్. కె .మతి న్ కలిసి శుభాకాంక్షలుతెలియజేశారు.